PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

గురువారం 26-03-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 202 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

## భద్రాద్రిలో కళ్యాణోత్సవానికి
# భారీగా ఏర్పాట్లు

**27న కళ్యాణం, 28న పట్టాభిషేక మహోత్సవాలు**



భద్రగిరిలో శ్రీరామనవమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేం దుకు చురుకుగా ఏర్పాట్లు సాగుతున్నాయి. ఈ మేరకు జిల్లా యంత్రాంగం నిమగ్నమయ్యింది. ఉత్సవాలనువిజయవంతంగా నిర్వహించాలని ప్రభుత్వం కూడా ఆదేశించింది. గవర్నర్, సిఎంలకు కూడా ఇప్పటికే ఆహ్వానాలు అందచేశారు. 27న జరిగే సీతారాముల కళ్యాణం, 28న జరిగే మహా పట్టాభిషేకం కార్యక్రమాలను ఎలాంటి లోటుపాట్లు, అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా పూర్తిచేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ అధికారులను ఆదేశించారు. పేజి 2లో ▶

## ప్రస్తుతం సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయి – మోదీ



పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులను నిశితంగా గమనిస్తున్నామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అక్కడ యుద్ధం వల్ల అనేక సమస్యలు వస్తున్నాయని.. ఇది ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఇంధన సంక్షోభానికి దారితీసిందన్నారు. భారత్‌కు కూడా ఆందోళనకరంగా మారిందన్నారు. దేశంలో ముడి చమురు, గ్యాస్, ఎరువుల రవాణాకు ఆటంకం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పేజి 2లో

## అమరావతిలో వరుస
# అగ్నిప్రమాదాలు

**కుట్రకోణంపై దర్యాప్తు: హోంమంత్రి**



2లో..

## నగరంలో పెట్రోల్,డీజిల్
# కొరత లేదు

- బంకుల వద్ద బారులు తీరవద్దు
- సోషల్ మీడియా పుకార్లు నమ్మొద్దు: కమిషనర్




హైదరాబాద్ నగరంలో పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ కొరత ఉందంటూ వస్తున్న వార్తలపై నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ స్పందించారు. నగరంలో ఇంధన నిల్వలు నిండుకున్నాయనేది కేవలం అపోహ మాత్రమేనని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు.నగరవ్యాప్తంగా అన్ని పెట్రోల్ బంకులు, గ్యాస్ ఏజెన్సీల దగ్గర సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని, సరఫరా ఎక్కడా ఆగిపోలేదని సీపీ తెలిపారు. కొరత ఉందన్న ఆందోళనతో పెట్రోల్ బంక్‌ల వద్ద భారీగా క్యూ కట్టవద్దని, అనవసరంగా ఇంధనాన్ని నిల్వ చేసుకోవడానికి ప్రయత్నించవద్దని ఆయన పౌరులకు విజ్ఞప్తి చేశారు. పేజి 2లో ▶

## కుటుంబాలకు బీమా కల్పించడం నేరమా?:
# భట్టి విక్రమార్క



హైదరాబాద్: బడ్జెట్‌లో మేం ఏం తప్పు చేశామని బీఆర్ఎస్ ప్రశ్నిస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. విద్యార్థులకు ఉదయం అల్పాహారం ఇవ్వడాన్ని కూడా ఓర్వలేకపోతే ఎలా? అని ప్రశ్నించారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా శాసనసభలో ఆయన మాట్లాడుతూ.. కుటుంబాలకు బీమా సౌకర్యం కల్పించడం నేరమా? అని నిలదీశారు.

“కుటుంబంలో పెద్ద మరణిస్తే.. ఆ కుటుంబ పరిస్థితి తలకిందులైపోతుంది. అలాంటి కుటుంబాలకు ఆర్థిక సమస్యలు ఉండకూడదని బీమా కల్పించాం. 2లో ▸

## విజయవాడ ఉగ్ర లింకు కేసు..
## నిందితులకు రిమాండ్



2లో..

## పార్లమెంట్‌లో రూమ్ నెంబర్ 11 కేటాయింపు.. వైకాపా అభ్యంతరం



దిల్లీ: పార్లమెంట్‌లో వైకాపాకు మొదటి అంతస్తులోని 11వ నెంబర్ రూమ్‌ను స్పీకర్ ఓం బిర్లా కేటాయించారు. దీనిపై పార్టీ ఎంపీలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రూమ్ వెంటనే మార్చాలని స్పీకర్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తి మేరకు స్పీకర్ 12వ రూమ్ కేటాయించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో వైకాపా కేవలం 11 సీట్లు సాధించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే వైకాపా అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే మొదటి అంతస్తులో 9వ నెంబర్ రూమ్‌ను తెదేపాకు కేటాయించారు. స్పీకర్ కార్యాలయం.. పాత భవనం నుంచి పార్టీ ఆఫీసులను ఖాళీ చేయించి కొత్త భవనంలో రూమ్‌లు కేటాయిస్తోంది.

# ఎల్బీనగర్–హయత్‌నగర్

**ఎలివేటెడ్ కారిడార్..**

**మంత్రి కోమటిరెడ్డి స్పష్టత**



హైదరాబాద్: ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంపై కేంద్ర ప్రభుత్వ వార్షిక ప్రణాళికలో చేర్చిన తర్వాత డీపీఆర్ తయారు చేస్తారని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిపై ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు ట్రాఫిక్ రద్దీగా ఉందని, పేజి 2లో ▶

## క్రైస్తవంలోకి మారినవారు ఎస్సీ హక్కులు పొందలేరు:



దిల్లీ: మతమార్పిడి అనంతరం అట్రాసిటీ చట్టం కింద కేసులపై సుప్రీంకోర్టు (రాబజూతీవఎవ జశీబతీ) కీలక ఉత్తర్వులు జారీ చేసింది. క్రైస్తవంలోకి మారిన వారు ఎస్సీ హక్కులు పొందలేరని స్పష్టం చేసింది. హిందువులు, బౌద్ధులు, సిక్కులు మాత్రమే ఆ హక్కులు పొందుతారని పేర్కొంది. ఈ వ్యవహారంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది. ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ చింతాడ ఆనంద్ అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం విచారణ చేపట్టి.. నేడు తుది ఉత్తర్వులు జారీ చేసింది.

# నియోజకవర్గాల పునర్విభజనతో మరిన్ని అవకాశాలు: పవన్ కల్యాణ్

విజయవాడ: నియోజకవర్గాల పునర్విభజన వల్ల అవకాశాలు మరింత పెరుగుతాయని జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. విజయవాడలోని ఓ ప్రైవేటు హోటల్‌లో పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలతో ఆయన సుమారు మూడు గంటలకు పైగా సమావేశమయ్యారు. పార్టీ బలోపేతంపై చర్చించారు. సభ్యత్వ నమోదు, పార్టీ కమిటీలపై చర్చించారు. నియోజకవర్గాల్లో సమస్యలపై ఆరా తీశారు. కమిటీల ఏర్పాటు విషయంలో పిఠాపురం మోడల్‌ని మిగతా నియోజకవర్గాల్లోనూ అమలు చేయాలని సూచించారు. కూటమి పార్టీల సయోధ్య విషయంలో దిశానిర్దేశం చేశారు.



## ఇవి వాహనాలపై 20శాతం డిస్కౌంట్

- పెద్ద ఎత్తున ఇవి ఛార్జింగ్ సెంటర్లు ఏర్పాటు
- ముందుకు వచ్చిన మహింద్రా తదితర కంపెనీలు
- రవాణామంత్రిపొన్నంప్రభాకర్




2లో..

# సంపాదకీయం

## కల్లోల కడలిలో అగ్రరాజ్యం!

యుద్ధ నేరస్థుడు స్వేచ్ఛగా తన దురాగతాలను మరింత తీవ్రంగా కొనసాగిస్తుండడం ఎంత విచారకరం! ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు గురించి నేను ప్రస్తావిస్తున్నాను. గాజాలో యుద్ధ నేరాలకు పాల్పడ్డాడన్న ఆరోపణపై 2024లో ఆయనకు వ్యతిరేకంగా అంతర్జాతీయ అరెస్ట్ వారంట్ ఒకటి జారీ అయింది. ఆ మేరకు నెతన్యాహును అరెస్ట్ చేసి ఉన్నట్టయితే ఇరాన్, లెబనాన్, గల్ఫ్, ఇజ్రాయెల్ ప్రజలకు నేటి దుస్థితి దాపురించి ఉండేది కాదు. ఇప్పుడు ఇరాన్‌కు వ్యతిరేకంగా పూర్తిస్థాయిలో యుద్ధానికి వెళ్లేందుకు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌ను పురిగొల్పింది అతగాడే. జైలులో ఉండవలసిన నెతన్యాహు, దురహంకారి ట్రంప్ చూస్తుండగా మానవతకు వ్యతిరేకంగా మరిన్ని అమానుష నేరాలకు పాల్పడుతున్నాడు!

ఈ యుద్ధంలోకి దిగేలా అమెరికాను తానే రెచ్చగొట్టానన్న అభియోగాలను నెతన్యాహు నిరాకరిస్తున్నారు. ఇరాన్ నుంచి ఇజ్రాయెల్‌కు ఎదురయ్యే అణుముప్పు గురించి ట్రంప్‌ను తాను ఒప్పించాల్సిన అవసరం రాలేదని, పరిస్థితిని ఆయనే అర్థం చేసుకుని సొంత చొరవతో వ్యవహరించారని నెతన్యాహు చెబుతున్నారు. అయితే నెతన్యాహు వాదనను జెనీవాలో అమెరికా--ఇరాన్‌ల మధ్య చర్చలకు మధ్యవర్తిత్వం వహించిన ఒమన్ విదేశాంగమంత్రి తిరస్కరించారు. చర్చలను వ్యతిరేకించిన నెతన్యాహు ప్రోద్బలంతోనే ట్రంప్ వాటికి స్వస్తి చెప్పి యుద్ధానికి ఆదేశించారని ఒమన్ మంత్రి స్పష్టం చేశారు. గత నెల చివరి రోజున అమెరికాతో కలిసి ఇరాన్‌కు వ్యతిరేకంగా సంయుక్త దాడులు ప్రారంభించిన తరువాత ఇజ్రాయెల్ యుద్ధ వ్యూహం తీవ్రరూపం దాల్చింది. ఇరాన్‌పై ఇజ్రాయెల్ సైనికచర్య ప్రారంభ లక్ష్యాలను దాటి విస్తృత, నిరంతర, స్వతంత్ర ఎత్తుగడలతో స్వంత అస్తిత్వాన్ని సముపార్జించుకున్నది.

ఈ స్వతంత్ర వ్యూహంలో భాగంగానే ఇరాన్‌కు అత్యంత కీలకమైన సౌత్‌పార్స్ సహజవాయువు క్షేత్రంపై ఈ నెల 18న ఇజ్రాయెల్ దాడి చేసింది. ఈ దాడి గురించి తనకు ముందుగా తెలియదని డోనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. సౌత్‌పార్స్ సహజవాయువు క్షేత్రంపై దాడి ఉదంతంతో అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధ లక్ష్యాల మధ్య అంతరం పెరుగుతోంది. ఇరాన్ ఆర్థిక, సైనిక, మౌలిక సదుపాయాలను పూర్తిగా నిర్వీర్యం చేయాలని నెతన్యాహు పట్టుదల. అయితే వెనెజువెలాలో మాదిరిగా ఇరాన్‌లో తమకు అనుకూలమైన నాయకులతో ప్రభుత్వాన్ని నెలకొల్పేందుకు ట్రంప్ ప్రాధాన్యమిస్తున్నారు. ఇరాన్ చమురు క్షేత్రాలపై సౌత్‌పార్స్ గ్యాస్ ఫీల్డ్ తరహా దాడులను మళ్లీ చేయబోమని, అయితే ఇరాన్ భూభాగాలను ఆక్రమించుకునేందుకు పూనుకోవాలని నెతన్యాహు డిమాండ్ చేస్తున్నారు. ఆయన అభీష్టం నెరవేరితే యుద్ధం పశ్చిమాసియాలోని సకల దేశాలకూ విస్తరించడం ఖాయం.

గాజా యుద్ధం ప్రారంభమైన నాటినుంచీ నెతన్యాహు దౌర్జన్య విధానాలను అమెరికా అధ్యక్షుడు సమర్థిస్తూ వస్తున్నారు. ఇరాన్‌పై యుద్ధాన్ని ప్రారంభించడానికి ముందు ట్రంప్ చాలాసార్లు ఇజ్రాయెల్ ప్రధానమంత్రితో ఫోన్‌లోనే కాకుండా ముఖాముఖీగా కూడా మంతనాలు జరిపారు. వీటి ఫలితంగానే ఫిబ్రవరి 28న ఇరాన్‌పై యుద్ధాన్ని ప్రారంభించాలని ఇద్దరూ నిర్ణయించారు. ఇరాన్ సర్వోన్నత నేత అలీ ఖమెనీ ఫిబ్రవరి 28న టెహ్రాన్‌లోని తన నివాసంలో ప్రభుత్వ, సైనిక దళాల ఉన్నతాధికారులతో సమావేశమవనున్నారని సీఐఏ, ఇజ్రాయెల్ గూఢచార వర్గాలు పసిగట్టాయి. సరిగ్గా ఆ సమావేశం జరుగుతున్న సమయంలో ఇజ్రాయెల్ క్షిపణి దాడులు ప్రారంభించింది. తొలిరోజునే ఖమేనీ, ఇతర ఉన్నతాధికారులు మరణించారు. ఖమేనీ మరణం యుద్ధాన్ని ఆ తొలి క్షణంలోనే తీవ్రతరం చేసింది. నిజానికి ఫిబ్రవరి 28కి రెండు రోజుల ముందే అమెరికా, ఇరాన్ మధ్య చర్చల్లో సానుకూల స్థితి నెలకొన్నట్టు గట్టి సాక్ష్యాధారాలు ఉన్నాయి. అణు ఒప్పందానికి దోహదం చేసేలా ఇరాన్ అనేక షరతులకు సమ్మతించిందని బ్రిటన్ జాతీయ భద్రతా సలహాదారు జోనాథన్ పోవెల్ చెప్పినట్టు వార్తలు వెలువడ్డాయి. అయితే ట్రంప్, స్టీవ్ విట్కాఫ్, జారెడ్ కుష్నర్‌లు నెతన్యాహు వాదనలకే ప్రాధాన్యమిచ్చారు. రెండు రోజుల అనంతరం ఎటువంటి హెచ్చరిక లేకుండా చర్చలకు అర్ధాంతరంగా స్వస్తి చెప్పి ఈ యుద్ధాన్ని ప్రారంభించారు!

బెంజమిన్ నెతన్యాహు ఈ కాలపు యుద్ధోన్మాదులలో అగ్రేసరుడు. తనను తాను నోబెల్ శాంతి పురస్కారానికి ప్రతిపాదించుకున్న డోనాల్డ్ ట్రంప్ సైతం యుద్ధ పిపాసిగా పరిణమిస్తున్నాడు. వెనెజువెలా మాదిరిగానే క్యూబాను కూడా దాసోహం చేసుకునేందుకు ఆయన ఆరాటపడుతున్నాడు. నెతన్యాహు తనను తాను 'మిస్టర్ సెక్యూరిటీ'గా అభివర్ణించుకుంటున్నారు. 7 అక్టోబర్ 2023 విపత్తు--ఇజ్రాయెలీలపై హమాస్ అమానుష దాడి--ని పసిగట్టి నివారించలేకపోయిన నెతన్యాహు ఇజ్రాయెల్ మనుగడను కాపాడగలిగే ఏకైక నాయకుడిని తానేనంటూ 'మిస్టర్ సెక్యూరిటీ'గా చలామణీ అవుతున్నారు. వచ్చే అక్టోబర్‌లో జరగనున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఇజ్రాయెల్ తన చేతుల్లో భద్రంగా ఉంటుందని చెప్పుకుంటున్నారు. మరోపక్క, ఆయన ఏకపక్షంగా లెబనాన్, యెమెన్, సిరియా, ఇరాక్‌లపై దాడులు చేశారు. పాలస్తీనియన్ల అస్తిత్వాన్ని తుడిచిపెట్టేందుకు గాజాలో మారణకాండకు పాల్పడ్డారు. గత జూన్‌లోను, మళ్లీ ఫిబ్రవరిలోను ఇరాన్‌పై యుద్ధానికి వెళ్లాడు. ఈ చర్యలతో ఆయన ఇజ్రాయెల్‌కు శాశ్వతమైన భద్రతను సమకూర్చడంలో పూర్తిగా విఫలమయ్యారు. స్వీయ రాజకీయ ప్రయోజనాలకే ఆయన నిత్యం కలహాశీలతతో వ్యవహరిస్తున్నారు. గాజాలో హమాస్‌ను పూర్తిగా నిర్మూలిస్తానని శపథం చేసిన నెతన్యాహు హింసోన్మాదానికి 70 వేల మందికి పైగా పాలస్తీనియన్లు బలయ్యారు. లెబనాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఇరాన్ అనుకూల సంస్థ హెజ్బొల్లాను అంతమొందించేందుకు నెతన్యాహు జరిపిన దాడుల్లో ఇప్పటికే పది లక్షల మందికి పైగా లెబనీస్ ప్రజలు నిర్వాసితులయ్యారు. అమెరికా-- ఇజ్రాయెల్ దాడుల నుంచి బతికి బయటపడిన మిగతా ఇరాన్ నాయకులు ఇప్పుడు పశ్చిమాసియాలో అమెరికా అనుకూల దేశాలపై ప్రతీకార దాడులను ముమ్మరం చేశారు.

అణ్వాయుధాలను సమకూర్చుకోవాలనే దృఢ సంకల్పానికి కూడా వచ్చారు. ఇందుకు 'మిస్టర్ సెక్యూరిటీ' వినాశనకర విధానాలే కారణం. ఇటువంటి పరిస్థితిని నివారించేందుకే జో బైడెన్ లాంటి వారు ఇజ్రాయెల్‌ను అదుపు చేస్తుండేవారు. అయితే డోనాల్డ్ ట్రంప్ నెతన్యాహుకు పూర్తి స్వేచ్ఛనివ్వడంతో పాటు ఇరాన్‌పై అమెరికా--ఇజ్రాయెల్ సంయుక్త దాడికి అనుమతించారు. ట్రంప్ తీరు జుగుప్సాకరంగా ఉంటోంది. ఇరాన్ నుంచి అమెరికాకు అణు ముప్పు ఉందని అమెరికన్ ప్రజలను తప్పుదోవపట్టిస్తున్నారు. యుద్ధాన్ని గల్ఫ్ దేశాలకు విస్తరింపజేసేందుకు హోర్ముజ్ జలసంధిని మూసివేసేందుకు ఇరాన్ పూనుకుంటోందన్న వాస్తవాన్ని పసిగట్టడంలో ట్రంప్ విఫలమయ్యారు. ఇది దిగ్భ్రాంతికరమైన వైఫల్యం. ఇప్పుడు ఈ జలసంధిని ఇరాన్ నియంత్రణ నుంచి తొలగిస్తామని గర్జిస్తున్నప్పటికీ వర్తమాన పరిణామాలపై ట్రంప్ కలత చెందుతున్నారనేది వాస్తవం.

భగభగ మండుతున్న చమురు క్షేత్రాలు, భస్మీపటలమైన నివాస గృహాలు, క్షతగాత్రుల ఆర్తరావాలు, ఆప్తులను కోల్పోయినవారి విలాపాల నడుమ, నాలుగో వారంలోకి ప్రవేశించిన ఈ యుద్ధంలో కొన్ని వాస్తవాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇరాన్ పాలనా వ్యవస్థ సుస్థిరంగా ఉన్నది, అంతేకాదు, మొక్కవోని ధైర్యంతో పోరాడుతున్నది; ఇరానియన్లు తమ పాలకులపై తిరుగుబాటు చేసే సూచనలు ఏ మాత్రం లేవు; యుద్ధం సంభవిస్తే ఆ వినాశనాన్ని పశ్చిమాసియా అంతటికీ వ్యాపింపజేయాలన్న దివంగత ఖమేనీ ప్రణాళిక ఫలిస్తోంది; పతనమవుతున్న స్టాక్ మార్కెట్లు, పెరుగుతోన్న ఇంధన ధరలు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు తీవ్ర అంతరాయాలు, కాంగ్రెస్‌కు జరగబోయే మధ్యంతర ఎన్నికలలో ఓటమి భయాలు ట్రంప్‌ను వెంటాడుతున్నాయి. ఇరానియన్ బాంబులు, క్షిపణుల కంటే ఆ ఆర్థిక దురవస్థలు, సంభావ్య రాజకీయ పరిణామాలే అమెరికా అధ్యక్షుడిని ఆందోళనకు గురిచేస్తున్నాయి. నెతన్యాహు దూకుడును అదుపుచేసేందుకు ఆయన ప్రయత్నిస్తున్నప్పటికీ, ఈ సంక్షోభం మరింత భయానకంగా విషమించక ముందే సమస్యల సుడి నుంచి అమెరికాను ఆయన గట్టెక్కించగలరా? అన్నది ఒక పెద్ద ప్రశ్న.

## కుటుంబాలకు బీమా కల్పించడం నేరమా?:

మొదటిపేజీ తరువాయి

సంక్షేమ పథకాల గురించి చెబుతుంటే.. వినడానికి బీఆర్ఎస్‌కు సమయం లేదా? క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు కావాలని ఉద్యోగులు పదేళ్ల నుంచి అడుగుతూనే ఉన్నారు. గతంలో వారు మాట్లాడేందుకు కూడా భయపడే పరిస్థితి కల్పించారు. గతంలో నేను ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వలేదు. డిప్యూటీ సీఎం హోదాలో బడ్జెట్ ప్రవేశ పెడితే.. బడ్జెట్ పత్రాలు చించి సభ నుంచి వెళ్లిపోయారు. బీఆర్ఎస్ సభ్యులు చెప్పిందే మేం వినాలి.. వినకపోతే మేం వెళ్లిపోతామంటున్నారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా పని చేస్తున్నాం. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని చులకనగా చూడకండి.

రైతు భరోసా పథకాన్ని బీఆర్ఎస్ ఎన్నికల స్కీమ్‌గా మార్చుకుంది. 2018లో ప్రజలు ఓట్లేసేందుకు క్యూలైన్‌లో ఉండగా.. రైతు భరోసా నిధులు జమచేశారు. మేం ఎప్పుడూ ఎన్నికల కోసం రైతు భరోసా నిధులు జమచేయలేదు. రైతులు పండించిన ధాన్యానికి క్వింటాకు రూ.500 అదనపు బోనస్ ఇస్తున్నాం. రైతులకు ఉచిత కరెంట్ పథకం పేటెంట్ హక్కు మాదే. వ్యవసాయాన్ని పండగలా చేసిందే కాంగ్రెస్. మా ప్రభుత్వం రాగానే రైతులకు ఒకేసారి రుణమాఫీ చేసింది. మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగకూడదన్నదే బీఆర్ఎస్ ఆలోచన. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్నదే మా లక్ష్యం" అని భట్టి విక్రమార్క అన్నారు.

## ఇవి వాహనాలపై 20శాతం డిస్కౌంట్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ నగరంలో వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అందుకోసం ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవీ) తీసుకువస్తున్నట్లు తెలిపారు. రూ.1000 కోట్ల ఆదాయం నష్టమైనా ఈవీ వాహనాలు తీసుకొస్తున్నామని వివరించారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ విలేకర్లతో మాట్లాడుతూ.. కాలుష్యాన్ని నివారించాలనే ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చామన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో పని చేస్తున్న ఉద్యోగులకు ఈవీ వాహనాలపై 20 శాతం డిస్కౌంట్ ఇస్తున్నామని ప్రకటించారు. తెలంగాణ కాలుష్య రహిత రాష్ట్రంగా ఉండాలని ప్రయత్నిస్తున్నామని.. అందుకోసం ఈ ప్రయత్నం తీసుకువచ్చామని మంత్రి పొన్నం తెలిపారు. ఈవీ ఆటోలతోపాటు బస్సులను సైతం తీసుకుని వస్తున్నామన్నారు. నగరాన్ని క్యూర్ చేయాలని ఈ కార్యక్రమం చేపట్టామని వివరించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో ఈవీ వాహనాలకు సబ్సిడీ ఇస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. దేశంలోని వివిధ ప్రధాన నగరాలు.. తీవ్ర కాలుష్యంలో చిక్కుకున్న సంగతి తెలిసిందే. వాహనాల నుంచి వెలువడే కాలుష్యం వల్లే ఈ విధంగా తయారవుతున్నాయని ఇప్పటికే పలు అధ్యాయనాల ద్వారా వెల్లడైంది. ఈ నేపథ్యంలో వాహన కాలుష్యాన్ని అరికట్టేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది. ప్రజా పాలన ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిరు ఢిల్లీ లాగ హైదరాబాద్ కాలుష్యం కావద్దని ఉద్దేశ్యంతో ఈవీ పాలసీ తీసుకొచ్చిందన్నారు. పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి ప్రభుత్వం ఈవి పాలసీ తీసుకొచ్చింది..ఈవీ పాలసీ తో జీరో రోడ్ టాక్స్ ,జీరో రిజిస్ట్రేషన్ టాక్స్ మినహాయింపు ఉంటుంది.. దాని ద్వారా దాదాపు వెయ్యి కోట్లు ప్రభుత్వం నష్టపోయిన ఈవీ పాలసీ నీ ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది..ఈవి పాలసీ వచ్చిన తర్వాత ఎలక్ట్రిక వాహనాల వినియోగం భారీగా పెరిగింది.. అందువల్ల ఇటీవల రవాణా శాఖ సమీక్షా సమావేశం లో ప్రభుత్వం ఉద్యోగులకు ప్రోత్సాహం ఇవ్వాలని తయారీ దారులను కోరడం జరిగింది.ప్రభుత్వ సంస్థలకు , హైర్ లేదా డిపా÷-టం÷-మెంట్ లు కొనుగోలు చేస్తే ఈవీ వాహనాలు కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు..ఈవి వాహనాలకు అన్ని ప్రాంతాల్లో ఈవి ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరిగింది..కంపెనీ దారులు ప్రభుత్వ ఉద్యోగులకు 10-20 శాతం వారు డిస్కౌంట్ ఇస్తారు.. మహేంద్ర ఎలెక్ట్రిక్స్, ఆథర్ ఎనర్జీ, గ్రావిటన్ మోటార్స్,ఓలా తో పాలు పలు కంపెనీలు ముందుకు వస్తున్నాయి..క్యూర్ ఏరియా లో ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నాయి.. క్యూర్ ఏరియా లో డీజిల్ ఆటో లు కూడా రిట్రైరోఫిట్ గా మార్చి నడపాలని నిర్ణయం తీసుకుంది.. రెడ్కో ద్వారా కూడా ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరుగుతుంది.. ఆర్థిక మంత్రికి శాసన మండలి లో చెప్పడం జరిగింది.. ప్రజా ప్రతినిధులు ఈవి వాహనాలకు లోన్ తీసుకునేలా చెప్పడం జరిగింది.. ముందుగా ఉద్యోగులకు ప్రథమ పౌరుడు సిఎస్ ,ఉద్యోగ సంఘాల నాయకులు ఈవీ వాహనాన్ని బుక్ చేసుకుంటున్నారని మంత్రి తెలిపారు.15 సంవత్సరాలు దాటిన వాహనాలు స్క్రాపేజీ కి పంపిస్తున్నాం.. రవాణా శాఖ లో అనేక సంస్కరణలు తీసుకొస్తున్నాం.. తెలంగాణ లో నిన్న వాహన్ పోర్టల్ లోకి చేరాం.. వాహనాన్ని కొనుగోలు చేసినప్పుడు షో రూమ్ లోనే రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఉంటుంది. ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి చేరాలంటే ఉద్యోగులే వారధిగా ఉంటారని అన్నారు.

## క్రైస్తవంలోకి మారినవారు ఎస్సీ హక్కులు పొందలేరు:

మొదటిపేజీ తరువాయి

బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెంలో పాస్టర్ చింతాడ ఆనంద్ ఎటువంటి అనుమతులు లేకుండా చర్చి నిర్వహించడంపై అక్కల రామిరెడ్డితో పాటు స్థానికులు అభ్యంతరం తెలిపారు. వారిపై అట్రాసిటీ నిరోధక చట్టం కింద ఆనంద్ కేసు పెట్టారు. ఆ కేసును కొట్టివేయాలంటూ రామిరెడ్డి, స్థానికులు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. చింతాడ ఆనంద్ పాస్టర్‌గా పనిచేస్తుండటంతో క్రైస్తవుడవుతారని.. రాజ్యాంగం ప్రకారం షెడ్యూలు కులాలకు సంబంధం ఉండదని రామిరెడ్డి తరఫు న్యాయవాదులు వాదనలు వినిపించారు. పుట్టుకతో హిందువు అయినా.. క్రైస్తవం స్వీకరించడంతో ఆనంద్ షెడ్యూల్ కులానికి చెందరని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అట్రాసిటీ చట్టంలోని సెక్షన్లు ఆయనకు వర్తించవని, ఫిర్యాదు చట్ట వ్యతిరేకమని.. తమపై పెట్టిన కేసుకు విచారణార్హత లేదని వాదించారు. రామిరెడ్డి తరఫు న్యాయవాదుల వాదనలను హైకోర్టు పరిగణనలోకి తీసుకుంది. క్రైస్తవ మతంలో కులవ్యవస్థ లేదని పేర్కొంది. హిందూ, సిక్కు, బౌద్ధ మతాలకు చెందిన వారికే ఎస్సీ హక్కులు పొందే అర్హత ఉంటుందని స్పష్టం చేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ ఆనంద్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు.దీనిపై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పీకే మిశ్రా, జస్టిస్ అంజరియా ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ఏపీ హైకోర్టు తీర్పును సమర్థించింది. హిందూ, బౌద్ధ, సిక్కు మతాల్లోని వారు మాత్రమే ఎస్సీ హోదాకు అర్హులని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అలా కాకుండా మతం మారితే ఎస్సీ హోదా రద్దవుతుందని తేల్చి చెప్పింది. క్రైస్తవ మతంలోకి మారి పాస్టర్‌గా పని చేస్తున్న వ్యక్తి ఎస్సీ, ఎస్టీ చట్టం కింద రక్షణ పొందలేరని స్పష్టం చేసింది. పాస్టర్ ఆనంద్ దశాబ్దానికి పైగా క్రైస్తవంలో ఉన్నారని.. తిరిగి మారలేదని నిరూపణ అయిందని ధర్మాసనం పేర్కొంది.

## విజయవాడ ఉగ్ర లింకు కేసు.. నిందితులకు రిమాండ్

మొదటిపేజీ తరువాయి

విజయవాడ: విజయవాడ ఉగ్ర లింకు కేసులో నిందితులు మహ్మద్ రెహ్మతుల్లా, మీర్జా సోహెల్, మహ్మద్ దానిష్‌లను విజయవాడ సీఎంఎం కోర్టులో హాజరుపరచగా.. న్యాయస్థానం ఏప్రిల్ 6 వరకు రిమాండ్ విధించింది. దీంతో వారిని విజయవాడ కేంద్ర కారాగారానికి తరలించారు. విచారణ సందర్భంగా.. న్యాయవాదిని నియమించుకున్నారా? అని నిందితులను న్యాయమూర్తి ప్రశ్నించగా.. తాము నియమించుకోలేమని తెలిపారు. ఈ విషయాన్ని రాతపూర్వకంగా కోర్టుకు ఇవ్వాలని న్యాయస్థానం పేర్కొంది.

పాకిస్థాన్‌లోని హ్యాండ్లర్లతో సంబంధాలు ఏర్పరచుకొని సామాజిక మాధ్యమాల ద్వారా ఉగ్ర కార్యకలాపాలకు పాల్పడుతున్న ఈ ముగ్గురినీ విజయవాడ టూటౌన్ పోలీసులు అరెస్టు చేసి.. వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఇన్‌స్టాగ్రామ్, టెలిగ్రామ్ సహా పలు సామాజిక మాధ్యమాల ద్వారా యువతను ఉగ్రవాద భావజాలంవైపు ఆకర్షిస్తున్నట్లు గుర్తించారు.ఉగ్రవాద రిక్రూట్‌మెంట్, జిహాదీ కార్యకలాపాల కోసం అవసరమైన నిధులను వీరికి పాకిస్థాన్ హ్యాండ్లర్లు సమకూరుస్తున్నట్లు నిఘావర్గాలకు సమాచారం ఉంది. ఏపీలోనే కాకుండా దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన యువకులతో వీరు గ్రూప్‌లను ఏర్పాటు చేసి.. అందులో ఉగ్రవాద భావజాలాన్ని వ్యాప్తి చేస్తూ, వారు ఉగ్రదాడుల కోసం సన్నద్ధమయ్యేలా పురిగొల్పుతున్నట్లు

## భద్రాద్రిలో కళ్యాణోత్సవానికి భారీగా ఏర్పాట్లు

మొదటిపేజీ తరువాయి

దేవాదాయ శాఖ డైరెక్టర్ హనుమంతరావుతో కలిసి ఆమె హైదరాబాద్ నుంచి వీడియోకాన్ఫరెన్స్ నిర్వంహించారు. ఈ వీసీకి భద్రాచలం సబ్‌కలెక్టర్ కార్యాలయం నుంచి కలెక్టర్ అంకిత్, సబ్‌కలెక్టర్ మృణాల్ శ్రేష్ట హాజరయ్యారు. ఈ సందర్భంగా శైలజారామయ్యర్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి తగిన కార్యాచరణతో పని చేయాలన్నారు. ఇక నవమి రోజున 27న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భద్రాద్రి రానున్నారని, అదేరోజు ఆయన చేతుల మీదుగా ఆలయాభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమం ఉంటుందని.. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లతో పాటు శిలాఫలం ఏర్పాటు పనులు పూర్తి చేయాలన్నారు. ఇక పోలీసు బందోబస్తు, ట్రాఫిక్ , తదిత భద్రత ఏర్పాట్లు చేయాలన్నారు. మిథిలా స్టేడియంలో ప్రజాప్రతినిధులు, వీవీఐపీలు, వీఐపీలతో పాటు రామయ్య దర్శనానికి వచ్చే సాధారణ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు.

శిఞప3.తూణభద్రాచలంలో మిథిలా స్టేడియంలో జరుగుతున్న శ్రీరామనవమి ఏర్పాట్లను కలెక్టర్ అంకిత్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేడియంలో విధులు నిర్వహించే సెక్టార్ అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. 26న ఉదయం 9గంటల వరకు సబ్‌కలెక్టరు కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. సక్రమంగా విధులు నిర్వహించాలని, భక్తులకు అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. వీవీఐపీ, వీఐపీలకు బస చేసే అతిథి గృహాలకు నియమితులైన సెక్టారల్ అధికారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, చిన్న పిల్లలు, మహిళలు, సీనియర్ సిటిజన్లు, అనారోగ్యంతో ఉన్న వారి పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వీఐపీల వెంట వచ్చే సిబ్బంది ఎవరైనా గొడవలకు దిగితే పోలీసు సహకారం తీసుకొని సర్దుబాటు చేయాలని, దేవుడి దగ్గర అందరూ సమానమే అన్నారు. ఈ కార్యక్రమాల్లో జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్, ఐటీడీఏ పీవో బి.రాహుల్, ఎస్పీ రోహిత్‌రాజు, సబ్‌కలెక్టర్ మృణాల్‌శ్రేష్ట, శిక్షణ కలెక్టర్ సౌరభ్ శర్మ, ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్, డీఆర్‌డీవో విద్యాచందన, తదితరులు పాల్గొన్నారు.

## అమరావతిలో వరుస అగ్నిప్రమాదాలు

మొదటిపేజీ తరువాయి

రాజధాని అమరావతిపై ఎవరు కుట్రలకు పాల్పడినా ఉపేక్షించేది లేదని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. అమరావతిలో వరుసగా అగ్ని ప్రమాదాలు చోటు చేసుకోవడం.. అది కూడా ఒకే తరహాలో జరుగుతుండటంపై విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. మంగళవారం రాజధాని అమరావతిలో మంత్రి అనిత విలేకర్లతో మాట్లాడుతూ.. అమరావతిలోని రాయపూడి సమీపంలో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శుల బంగ్లాల వద్ద గత అర్ధరాత్రి జరిగిన భారీ అగ్నిప్రమాదాన్ని.. ఐదు అగ్నిమాపక శకటాలతో చాలా శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చినట్లు వివరించారు.అమరావతిలో ఇటీవల జిల్లా కలెక్టర్ల సదస్సు నిర్వహించారన్నారు. ఆ రోజు సైతం జరిగిన అగ్నిప్రమాదం కూడా ఉద్దేశపూర్వకంగా జరిగిందనే సందేహాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. అమరావతి ప్రాంతంలో గత కొద్ది రోజులుగా వర్షం కురిసినందున ఈ తరహా ఘటనలు జరగటానికి అవకాశాలు చాలా స్వల్పమని మంత్రి అనిత అభిప్రాయపడ్డారు. ÷రిళిమవారం అనకాపల్లి జిల్లాలో ఆర్సెలార్ మిట్టల్ ఉక్కు పరిశ్రమకు భూమి పూజ ఘనంగా జరిగిందని.. దీన్ని చూసి ఓర్వలేక రాజధానిలో పైపులకు నిప్పు పెట్టారా? అనే అనుమానాలు రేకెత్తుతున్నాయని మంత్రి అనిత సందేహం వ్యక్తం చేశారు. గతంలో రాజధాని అమరావతి నిర్మాణాన్ని ఓర్వలేక అరటితోటకు నిప్పు పెట్టిన ఉదాహరణలు ఉన్నాయని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ఈ ప్రమాదంపై పోలీసు శాఖ అన్ని కోణాల్లో విచారణ చేస్తోందని మంత్రి అనిత వివరించారు.

## నగరంలో పెట్రోల్,డీజిల్ కొరత లేదు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ సిటీ పోలీస్ యంత్రాంగం ఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తోందని, రవాణా సజావుగా సాగేలా చర్యలు తీసుకుంటు న్నామని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలను వదంతులను నమ్మవద్దని, వాటిని ఇతరులకు షేర్ చేయవద్దని సీపీ హెచ్చరించారు. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు ఉంటాయని సూచించారు. నగరంలో సాధారణ పరిస్థితులు కొనసాగేందుకు ప్రజలందరూ సహకరించాలని సీపీ కోరారు. రద్దీ వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, అత్యవసరమైతే తప్ప బంక్‌ల వద్ద బారులు తీరవద్దని సూచించారు. సోషల్ మీడియా పుకార్లు నమ్మవద్దన్నారు.

## ప్రస్తుతం సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయి - మోదీ

మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం మనకు సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయన్నారు. పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులపై రాజ్యసభలో మాట్లాడిన ఆయన.. భారత్‌కు హర్మూజ్ జలసంధి నుంచి కూడా చమురు నౌకలు వస్తాయని, అవి సురక్షితంగా మన పోర్టులకు చేరేలా జాగ్రత్తలు తీసుకున్నామన్నారు."భారతీయుల భద్రతే ప్రథమ ప్రాధాన్యతగా తీసుకున్నాం. అక్కడ చిక్కుకున్న మన వారిని సురక్షితంగా తీసుకొచ్చాం. ఇప్పటివరకు 3.75లక్షల మంది భారతీయులు సురక్షితంగా స్వదేశానికి తిరిగి వచ్చారు. దాడుల్లో కొంతమంది భారతీయులు ప్రాణాలు కోల్పోయారు. గల్ఫ్ దేశాలతో నిరంతరం చర్చలు జరుపుతున్నాం. అన్ని సమస్యలకు చర్చలు, సంప్రదింపులే ఏకైక పరిష్కార మార్గం" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

## ఎల్బీనగర్-హయత్‌నగర్ ఎలివేటెడ్ కారిడార్.. మంత్రి కోమటిరెడ్డి స్పష్టత

మొదటిపేజీ తరువాయి

రామోజీ ఫిల్మ్ సిటీ దాటిన తర్వాత ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు కావాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కోరారు. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో.. ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంపై నారాయణరెడ్డి ప్రశ్నించారు. తన నియోజకవర్గంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఎల్బీనగర్ దాటిన తర్వాత పనామా వద్ద ఫ్లైఓవర్ మంజూరు చేయించినందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. విజయవాడకు రెండు, మూడు గంటల్లో చేరే విధంగా.. డబుల్‌డెక్కర్ రోడ్డును మంజూరు చేయించుకున్నామన్నారు.

# జనగామ ఇళ్ల సమస్యపై అసెంబ్లీలో పల్లా గళం.

**- అసంపూర్తి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లపై ప్రభుత్వాన్ని నిలదీత.**
**- 800 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు నిధులు విడుదల చేయాలి.**
**- స్లాబ్ దశలో నిలిచిన ఇళ్లను వెంటనే పూర్తి చేయాలని విజ్ఞప్తి.**
**- 1, 3 జాబితాలపై స్పష్టత ఇవ్వాలి.**
**- వాహనం ఉన్నా అర్హత రద్దు చేయడం సరికాదు.**
**- పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి డిమాండ్.**




మేకార్తి దినపత్రిక మార్చి 25 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

జనగామ పట్టణంలోని అసంపూర్తి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సమస్యపై బుధవారం ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి అసెంబ్లీలో గళం వినిపించారు. గతంలో నిర్మాణం ప్రారంభమైన ఇళ్లను పూర్తిచేయ కుండా వదిలేయడంపై ప్రభుత్వాన్ని నిలదీశారు. పట్టణంలో నిర్మాణం లో ఉన్న 800 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పూర్తి చేసేందుకు తక్షణమే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. స్లాబ్ దశలో నిలిచిపోయిన ఇళ్లను వెంటనే పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. అర్హుల ఎంపికలో ఉన్న లోపాలను కూడా ప్రస్తావించారు. నా1, నా3 జాబితాలపై స్పష్టత ఇవ్వాలని కోరారు. వాహనం ఉన్న కారణంతో అర్హతను రద్దు చేయడం సరికాదని పేర్కొన్నారు. అలాగే ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన పెండిం గ్ బిల్లులను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని పల్లా రాజేశ్వర్ రెడ్డి కోరారు.

**ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి పాయింట్స్:**

జనగామ పట్టణంలో గత ప్రభుత్వ కాలంలో నిర్మించిన 800 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కొద్దిపాటి నిధులు విడుదల చేస్తే ఆ ఇళ్ల నిర్మాణం పూర్తవుతుంది.బచ్చన్నపేట మండలం కేసిరెడ్డి పల్లి గ్రామంలో కూడా కొంతమంది ఇళ్ల నిర్మాణం అసంపూర్తిగా ఉంది. వరంగల్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి కి ఈ సమస్యను వివరించినట్లు చెప్పారు.మంత్రి కలెక్టర్‌కు సూచనలు చేసినప్పటికీ, కలెక్టర్ మార్పు కారణంగా ప్రక్రియ ఆలస్యమైంది.ఎన్నికల ముందు ఇళ్ల పూర్తి కోసం ప్రక్రియ ప్రారంభమైనా మధ్యలోనే నిలిచిపోయింది. కొంతమంది లబ్ధిదారులు అనుమతి, అల్లాట్మెంట్ లేకుండా ఇళ్లలో నివసిస్తున్న పరిస్థితి ఉంది.కొన్ని ఇళ్లు స్లాబ్ దశలో ఉండి, స్వల్ప పనులు మిగిలి ఉన్నాయి.. ఇప్పటికే నిర్మించిన ఇళ్లను వృథా చేయకుండా పూర్తి చేయాలని మంత్రి ని విజ్ఞప్తి చేశారు.ఇందిరమ్మ ఇళ్ల విషయంలో అర్హుల ఎంపికలో లోపాలు ఉన్నాయి.నా1 జాబితాలో లేకపోవడం పేరుతో ఇళ్ల మంజూరు నిలిపివేస్తున్నారు.వృత్తి అవసరాల కోసం వాహనం ఉన్నా దాన్ని అర్హతకు అడ్డంకిగా చూపడం సరికాదు. నా3లో ఉన్నవారిని నా1లో లేరనే కారణంతో తిరస్క రించడం తప్పు అని తెలిపారు.ప్రభుత్వం వెంటనే ఆదేశాలు జారీ చేసి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కోరారు. పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని స్పష్టం చేశారు.ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తా మని ప్రభుత్వం ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు.రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇళ్లు ఇస్తామని చెప్పి, 3,24,536 ఇళ్లు మాత్రమే మంజూరు చేశారు. అందులో 2,62,468 ఇళ్ల నిర్మాణం ప్రారం భమైనట్లు వివరించారు. ఈ ప్రాజెక్టులకు రూ.12,500 కోట్లు అవసరం కాగా, బడ్జెట్‌లో కేవలం రూ.5,000 కోట్లు మాత్రమే కేటాయించారు. ఇప్పటికే నిర్మాణంలో ఉన్న 2,62,000కు పైగా ఇళ్లకు బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదని ఆందోళన వ్యక్తం చేశారు. లబ్ధిదారులకు చెల్లింపులు ప్రభుత్వం ఎలా సమకూరుస్తుందో స్పష్టత ఇవ్వాలని కోరారు.ఈ సంవత్సరం ప్రకటించిన 3,500 ఇళ్లకే సుమారు రూ.3,000 కోట్లు లోటు ఉంది. వచ్చే సంవత్సరానికి కూడా ఇళ్ల నిర్మాణానికి అవస రమైన నిధులు ఎలా సమకూర్చుతారో ప్రశ్నించారు.

# సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేయాలి

**- కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**- ధర్మారం సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల(బీఆర్సీ) తయారీ కేంద్రం ప్రారంభం**



మేకార్తి దినపత్రిక, మార్చ్ 25 కోనరావుపేట,

రైతులు సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కోనరావుపేట మండలం ధర్మారంలో సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల తయారీ కేంద్రంలో బుధవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సేంద్రియ ఉత్పత్తుల తయారీ కేంద్రంలో కషాయాలు, సేంద్రియ ఎరువు అలాగే తయారీ విధానం పశువుల పెంపకం ఇతర అంశాలను కలెక్టర్ పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేసేందుకు రైతులకు మద్దతుగా నిలుస్తున్నాయని తెలిపారు. జిల్లాకు 9 బయో ఇన్ పుట్ రిసోర్స్ సెంటర్(బీఆర్సీ)సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులు తయారీ కేంద్రాలు) మంజూరు చేసిందని వెల్లడించారు. ఒక్కో కేంద్రానికి లక్ష రూపాయలు అందజేసిందని తెలిపారు. ఆయా కేంద్రాల్లో సేంద్రియ ఎరువులు, కషాయాలు ఆవు పేడ ఇతర పదార్థాలతో సిద్ధం చేసిన వాటిని రైతులు సాగులో వినియోగించుకునేందుకు తోడ్పాటు అందించేందుకు ఈ కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని వివరించారు రైతులు తమ పరిధిలోని సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తి తయారీ కేంద్రాలు సందర్శించి సాగులో ఆయా ఉత్పత్తులను వినియోగించాలని సూచించారు. రైతులకు వ్యవసాయ శాఖ ఆర్థికంగా భరోసా ఇస్తుందని తెలిపారు. దీంతో నేలకు పర్యావరణానికి ఎంతో మేలు అని కలెక్టర్ వివరించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీఓ నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి అక్రమ అరెస్టులు అప్రజా స్వామికం.

**- ప్రజా పాలనలో ప్రజాస్వామ్యం కూని**
**- విద్యారంగ సమస్యలు పరిష్కారం కోరితే అక్రమ అరెస్టుల..??**
**- ఏఐఎస్ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్**

మేకార్తి దినపత్రిక, మార్చి 25 ఇల్లంతకుంట రిపోర్టర్ ఎల్ రాజు

ఇల్లంతకుంట: విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఈ రోజు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఛలో అసెంబ్లీ ముట్టడి పిలుపు ఇవ్వగా ఈ రోజు ఉదయం 04:00 గంటల సమయానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులను ముందస్తు అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్ మాట్లాడుతూ...


కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 27 నెలల, 28 రోజులు గడుస్తున్న ఆచరణకు నోచుకోని హామీలు అని యద్దేవ చేశారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ వెంటనే విడుదల చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలని అన్నారు. బెస్ట్ అవలేబుల్ బకాయిలు లేవు. సంక్షేమ హాస్టల్ల డైట్, కాస్మోటిక్ చార్జీలు ఆరు నెలలకు ఒకసారి వస్తే విద్యార్థులు చదివేది ఎట్లా అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ప్రకటన తప్ప పనిలేదు. సమస్యల వలయంలో శిథిలావస్థలో ఉంటూ అద్దె భవనాలలో నడుస్తున్న, సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు ఏవి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల నియంత్రణ చట్టం అమలు ఏది అని అడిగారు. ప్రజాపాలనలో విద్యాశాఖకు మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటు. విద్యాశాఖకు కేటాయించడానికి తెలంగాణ రాష్ట్రంలో విద్య తెలిసిన మంత్రి లేడా, విద్యారంగా




సమస్యల పరిష్కారం కోరుతూ చలో అసెంబ్లీ తలపెట్టిన సందర్భంగా విద్యార్థి ఉద్యమకారులపై ప్రజా పాలన అంటూ నియంతృత్వ వైఖరిని అవలంబిస్తు అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేయించిన రేవంత్ రెడ్డికి విద్యార్థులంతా భవిష్యత్తులో రిటర్న్ గిఫ్ట్ ఇస్తారాన్నారు. అరెస్టు చేసిన విద్యార్థి నాయకులందరినీ బేషరతుగా విడుదల చేయాలి. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని యడల విద్యార్థులను ఏకం చేసి ఉద్యమాలు ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించారు. ముందస్తు అరెస్టులో భాగంగా ఏఐఎస్ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు పెండెల అధిత్య, బండారి చందు గౌడ్, ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు దొమ్మరి శ్రీహరి నీ ఉదయం ఇంటి వద్ద ముందస్తు అరెస్టు చేశారు. విప్లవభివందనాలతో...నాxనాఖీ రాజన్న సిరిసిల్ల జిల్లా సమితి

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేసిన బిసిటిఏ

మేకార్తి దినపత్రిక, ఆర్చ్ 25 ముస్తాబాద్



బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్, సిరిసిల్లలో మాట్లాడుతూ తెలంగాణ సాహితీ కళా సమితి హైదరాబాద్ ఉగాది పురస్కారాల సందర్భంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ వార్డు లిశ్రీ విక్కుర్తి లక్ష్మీనారాయణ కి అవార్డు ఇవ్వడం జరిగింది శ్రీ లక్ష్మీనారాయణ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున విద్యార్థులను చైతన్యం చేస్తూ విధి నిర్వహణలో తనకంటూ ప్రత్యేకతను చాటుకున్నారు లక్ష్మీనారాయణ కి అవార్డు ఇవ్వడం పట్ల బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర మరియు జిల్లా బాధ్యులు , హర్ష వ్యక్తం చేశారు ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ గారిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఇటీవల పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు తాటికొండ కృష్ణ హరి పులి రాంగోపాల్ గౌడ్ గార్లను శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్, మాట్లాడుతూ పి ఆర్ సి ప్రకటించి నూతన విద్యా విధానంపై ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం నిర్వహించాలని ఈ సందర్భంగా కోరారు ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పులి రామ్ గోపాల్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటికాల సుధాకర్ ముస్తాబాద్ మండలఅధ్యక్షుడు కాలేరు రాజన్న తదితరులు పాల్గొన్నారు ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

# బాధిత కుటుంబానికి లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ అందజేత

మేకార్తి దినపత్రిక, మార్చు 25 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా మన బ్రాంచ్ డెవలప్మెంట్ ఆఫీసర్ నారాయణపురం రవి బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ ఉమేష్ ఆధ్వర్యంలో, డిసెంబర్ 19 వ తేదీన దుబ్బాక మండలం అచ్చుమాయి పల్లె గ్రామంలో సారుగు బాలకిషన్ అనే వ్యక్తికి సంవత్సరానికి 20600/- రూపాయల చొప్పున పాలసీ చేపించడం జరిగింది.పాలసీ కట్టిన 45 రోజులలో కట్టిన వ్యక్తి గొర్రెలను మేతకు తీసుకవెల్లగా ఒక గొర్రె వెల్లి కొత్తగా తోడిన మట్టి బావిలో పడగా ,చూడడానికి వెల్లిన బాలకిషన్ కాలు జారి బావిలో పడి మరణించడం జరిగింది.ప్రమాదశత్తువు మరణించిన బాలకిషన్ కి మన శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్సు పాలసీ క్లైయిమ్ అవ్వడం జరిగింది .దీనికి గాను మొదటి విడుత భీమా 3,67,071/- రూపాయలు నామినీ బాలకిషన్ తల్లి సారుగు బాలలక్ష్మి ,బ్యాంకు ఖాతా లో 25/03/2026 రోజున జమ కావడం జరిగింది.శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లో భీమా చేసుకోండి ధీమాగా ఉండండి .

# కోల స్నేహకు శివంగి ఉత్తమ ఆత్మీయ పురస్కారం

మేకార్తి దినపత్రిక మార్చి 25 రాజన్న సిరిసిల్ల ప్రతినిధి




రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం నేరేళ్ళ గ్రామానికి చెందిన కోల స్నేహకు పీపుల్స్ మీడియా పాయింట్ వారి శివంగి ఆత్మీయ పురస్కారం ఉత్తమ జానపద రచయిత,గాయనికి హైదరాబాదులోనీ రవీంద్ర భారతి లో అందించడం జరిగింది.చిన్నప్పటినుండి పాటలంటే ప్రాణంగా ముందడుగు వేసి వందకు పైగా పాటలు రాసి పాడి జానపద గేయాలతో రాణిస్తున్న కోల స్నేహ రాజన్న సిరిసిల్ల జిల్లా, తంగళ్లపల్లి మండలం , నేరేళ్ళ వాస్తవ్యురాలు అల్లిబిల్లి సోకులాడి సిట్టమ్మి పాటతో ప్రజల మనసులు గెలుచుకొని తల్లి తండ్రులు విజయ మల్లేశం, భర్త వినయ్ కుమార్, అత్త మామలు,తన సోదరుడు ఇచ్చోడ శేఖర్ సహకారంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పీపుల్స్ మీడియా పాయింట్ వారి శివంగి ఆత్మీయ పురస్కారం ఉత్తమ జానపద రచయిత,గాయనిగా రవీంద్ర భారతి హైదరాబాదులో అందుకోవడం జరిగింది.తన విజయానికి తల్లి తండ్రులు విజయ మల్లేశం,భర్త వినయ్ కుమార్,సోదరుడు ఇచ్చోడ శేఖర్ అని తెలియజేసింది.

# 18వ వార్డులో మురికి కాలువల నిర్మాణ పనులు ప్రారంభం.

**సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో మురికి కాలువల నిర్మాణ పనులు ప్రారంభించారు.**

మేకార్తి దినపత్రిక మార్చి 25 సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.



ఈ కార్యక్రమంలో గౌరవ మున్సిపల్ కమిషనర్ రమేష్ , మరియు 18వ వార్డు కౌన్సిలర్ శ్రీరామ్ సరస్వతి నరేందర్ పాల్గొన్నారు..ఈ సందర్భంగా శ్రీరామ్ సరస్వతి నరేందర్ మాట్లాడుతూ,వార్డు ప్రజలకు నీటి సమస్యలు గానీ, మురికి కాలువల సమస్యలు గానీ ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.అలాగే వార్డు అభివృద్ధి కోసం మన ప్రియతమ నాయకులు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి . మరియు గౌరవ ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి గారి దృష్టికి సమస్యలను తీసుకెళ్లి, సమగ్ర అభివృద్ధి సాధిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆకుల భరత్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# చలో అసెంబ్లీ విజయవంతం చేయండి.

**- జేఏసీ చైర్మన్ వి .నరసయ్య పంతులు**




మేకార్తి దినపత్రిక మార్చి 25 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

చేర్యాల రెవిన్యూ డివిజన్ ఏర్పాటు కోసం గురువారం రోజు అఖిల పక్షం జేఏసీ బి ఆర్ఎస్, బిజెపి ,సిపిఎం, సిపిఐ ,టిడిపి, టిఎమ్ఆర్పిఎస్, వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన చలో అసెంబ్లీ విజయవంతం చేయవలసినదిగా కోరుకుంటున్నాను డివిజన్లోని అన్ని పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, యువత, విద్యార్థులు, విద్యావంతులు, మేధావులు, వ్యాపారస్థులు, డివిజన్ ఆకాంక్ష పరులు అధిక సంఖ్యలో పాలుగొని విజయవంతం చేయగలరని జేఏసీ చైర్మన్ వి. నర్సయ్య పంతులు అన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

మేకార్తి దినపత్రిక మార్చి 25 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



చేర్యాల మండలం వీరన్న పేట గ్రామానికి చెందిన పబ్బాల లలిత (భర్త) రాజు కి 22 వేల రూపాయల చెక్కును మాజీ సర్పంచ్ కొండపాక బిక్షపతి గ్రామ శాఖ అధ్యక్షులు సుర్ణ శ్రీకాంత్ ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు పొన్నబోయిన ఎల్లయ్య భాస్కర్ చేతులమీదుగా చెక్కు అందజేయడం జరిగినది. దీనికి సహకరించిన బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మరియు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప రెడ్డి కి ధన్యవాదములు తెలిపారు.

# మద్దూరు మరియు దూల్మిట్ట మండలాల సర్పంచ్ లతో సమావేశం.




మేకార్తి దినపత్రిక మార్చి 25 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

మద్దూర్ మరియు దుల్మిట్ట మండలాల శివారులోని గ్రామాల సర్పంచ్ లతో సమావేశము ఏర్పాటు చేయడం జరిగినది. గ్రామలలో శాంతి భద్రతలకు సహకరించాలని,గంజాయి, ఇసుక అక్రమ రవాణా, నేరల గురించి సమాచారం ఇవ్వాలని,, ప్రతి గ్రామం లో సీసీటీవి కెమెరా లు ప్రతిష్టించాలి అని చేర్యాల సిఐ రమేష్ నాయక్ సూచనలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మద్దూరు ఎస్ ఐ ఆసిఫ్, పోలీస్ సిబ్బంది, మద్దూరు మరియు దూల్మిట్ట మండలాల సర్పంచులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేటలో భవిత కేంద్రం ప్రారంభం

**- జిల్లా కలెక్టర్ గారిమ అగ్రవాల్**
**- భవిత కేంద్రం సేవలు వినియోగించుకోవాలి**
**- వారంలో రెండు రోజులు సేవలు అందుబాటులో..**



మేకార్తి దినపత్రిక ,మార్చి -25 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

దివ్యాంగ విద్యార్థులు భవిత కేంద్రం సేవలు వినియోగించుకోవాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. ఎల్లారెడ్డిపేట మండలకేంద్రంలో భవిత కేంద్రాన్ని కలెక్టర్ బుధవారం ప్రారంభించారు. భవిత కేంద్రం పరిధిలో మొత్తం ఎందరు దివ్యాంగులు ఉన్నారు ఏ ఏ సేవలు వారికి అందిస్తారో ఆరా తీశారు.

అనంతరం కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఎల్లారెడ్డిపేట మండలకేంద్రంలో భవిత కేంద్రం అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. దీని సేవలను దివ్యాంగ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి బుధవారం, గురువారం ఐఈఆర్పీ, ఫిజియోథెరపిస్ట్ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. అనంతరం మండల సమాఖ్య భవనాన్ని పరిశీలించి, ఎందరు సభ్యులు ఉన్నారని, స్వయం ఉపాధి, సంఘాల ఆర్థిక కార్యకలాపాలపైన ఆరా తీశారు. అక్కడి నుంచి జూనియర్ కళాశాల మైదానంలో పనులను పరిశీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు.

కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ సుజాత, ఎంపీడీఓ సత్తయ్య, ఎంఈవో కృష్ణహరి, తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో డ్రగ్స్ నియంత్రించాలి

**- మానసిక సమస్యలు ఉన్న వారికి 14416 ద్వారా టెలీ మానస్ 24క్ష7 అందుబాటులో..**
**- కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**- మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించిన కలెక్టర్**



మేకార్తి దినపత్రిక మార్చి - 25 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

అన్ని శాఖల అధికారులు సమన్వయంతో డ్రగ్స్ ను నియంత్రించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై బుధవారం కలెక్టర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు.జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్ డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. డ్రగ్స్, మాదకద్రవ్యాల నియంత్రణ కోసం జిల్లా నార్కోటిక్ సమావేశంలో పాల్గొనే ప్రతి శాఖ ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని అమలు చేయాలని సూచించారు. 14416 ఆన్లైన్ ద్వారా 24క్ష7టెలీ మానస్ సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. మానసికంగా ఇబ్బంది పడే వారికి ఫోన్ ద్వారా కౌన్సెలింగ్ ఇస్తారని తెలిపారు.డ్రగ్స్, మాదకద్రవ్యాలతో కలిగే నష్టాలపై పోలీస్, ఎక్సైజ్, వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఫుడ్ ఇన్స్పెక్టర్ షాప్ లలో తనిఖీ చేయాలని సూచించారు.మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించాలని, డీ అడిక్షన్ సెంటర్ లో చికిత్స అందించాలని కలెక్టర్ సూచించారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. జిల్లాలోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని డ్రగ్ ఇన్స్ పెక్టర్ కు సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అదనపు ఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, ఎక్సైజ్ శాఖ అధికారి శ్రీనివాసరావు, డీఎంహెచ్ఓ రజిత, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, డీఐఈఓ శరత్ కుమార్, డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, వ్యవసాయ, డ్రగ్, ఫుడ్ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం.

**- అంగన్వాడి, మహిళా సమైక్య భవన నిర్మాణ భూమి పూజలో సర్పంచ్ పులి సత్తయ్య.**

మేకార్తి దినపత్రిక, మార్చి 25 చందుర్తి మండల రిపోర్టర్.

మహిళ అభ్యున్నతే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని చందుర్తి సర్పంచ్ పులి సత్తయ్య అన్నారు చందుర్తి మండల కేంద్రంలో మూడవ అంగన్వాడి కేంద్ర భవన నిర్మాణం అలాగే మహిళ సమైక్య భవన నిర్మాణానికి స్థానిక సర్పంచ్ పులి సత్తయ్య వార్డు సభ్యులతో కలిసి బుధవారం రోజున చేపట్టిన భూమి పూజ చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ పులి సత్తయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలను చేపట్టి వారిని కోటీశ్వరులుగా చూడాలన్నదే అయన అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.చందుర్తి మండల కేంద్రంలో స్థానికంగా నాలుగు వివో సంఘాలు ఉన్నాయని మహిళా సంఘాల సమాఖ్య భవనము ఊరు చివర్లో నిర్మించడం వలన మహిళలకు అనుకూలంగా ఉండదని గ్రామంలోని సమైక్య భవనం ఉన్నట్లయితే వారికి ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రభుత్వ వేములవాడ శాసనసభ్యు ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకుపోగా వెంటనే స్పందించిన మహిళల కోసం దేనికైనా వెనుకాడేది లేదని వెంటనే భవన నిర్మాణానికి 12 లక్షల రూపాయలు అలాగే మూడవ అంగన్వాడి కేంద్రం భవన నిర్మాణానికి 10 లక్షల రూపాయలు మంజూరు చేశారని అన్నారు.అట్టి భవనాల నిర్మాణానికి భూమి పూజ చేసుకోవడం



సంతోషకరంగా ఉందని త్వరలోనే ఇట్టి భవన నిర్మాణాలను పూర్తి చేసి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా భవనాల ప్రవేశం జరుగుతుందని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో ఏపిఎం కళ్యాణి మహిళల సాధికారికత కోసము అహర్నిశలు కృషి చేస్తున్న ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు భవన నిర్మాణాల ఏర్పాటుకు సహకరించిన గ్రామ సర్పంచ్ పులి సత్తయ్య పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బత్తుల క్రాంతి , వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వామి, నాయకులు గొట్ట ప్రభాకర్, దారం రామచంద్రం, చిలుక త్రిభువన్, అంగవన్వాడీ సూపరవైజర్ శంకరమ్మ, అంగన్వాడీ టీచర్ లు వివో సంఘాల నాయకురాళ్లు పాల్గొన్నారు .

# మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష, జరిమానా తప్పదు,తస్మాత్ జాగ్రత్త.

**- డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడిన 84 మంది మందు బాబులకు జరిమానాలు.**
**- వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్.**



మే కార్తి దినపత్రిక మార్చ్ 25 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 84 మంది మందు బాబులు పట్టుబడగా వారిని వేములవాడ పోలీసులు ఈరోజు కోర్టులో ప్రవేశపెట్టగా17 మందికి ఒక్కొక్కరికి 5000 రూపాయలు, 46 మందికి ఒక్కొక్కరికి 2000 రూపాయల జరిమాన,21 మందికి ఒక్కొక్కరికి4000 రూపాయల జరిమానాలు విధిస్తు వేములవాడ మేజిస్ట్రేట్ జ్యోతిర్మయి గారు తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ తెలిపారు..వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు ఎస్.ఐ రామ్మోహన్ , ట్రాఫిక్ ఎస్.ఐ రాజు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు.ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ...ప్రతి రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని,ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# వృద్ధ తల్లిదండ్రులను సరిగా చూసుకోని కొడుకులకు కౌన్సిలింగ్

**- సిద్దిపేట త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ టి. లక్ష్మీబాబు.**

మేకార్తి దినపత్రిక మార్చి 25 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

సిద్దిపేట త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ టి. లక్ష్మీబాబు తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట త్రీ టౌన్ పరిధిలోని ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన పాముకుంటా నర్సయ్య -- ఎల్లవ్వ దంపతులు తమ ముగ్గురు కుమారులు యాదగిరి, కిష్టయ్య, దేవయ్యలకు తమ కష్టార్జిత ఆస్తులను సమానంగా పంచి ఇచ్చినప్పటికీ, సరైన పోషణ పొందడం లేదని 18-03-2026 నాడు సిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఈ ఫిర్యాదుపై స్పందించిన సిద్దిపేట త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ టాటా లక్ష్మీబాబు తేదీ 25-03-2026 నాడు ముగ్గురు కుమారులు మరియు వారి భార్యలను పోలీస్ స్టేషన్కు పిలిపించి, తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. సమాజంలో వృద్ధ తల్లిదండ్రుల సంరక్షణ ప్రతి కుమారుని ప్రాథమిక బాధ్యత అని, తల్లిదండ్రులు తమ పిల్లల కోసం చేసిన త్యాగాలను గుర్తు చేస్తూ, వారిని వృద్ధాప్యంలో ఆదరించడం, పోషణ ఇవ్వడం, ఆరోగ్య సంరక్షణ చూడడం కుమారుల కర్తవ్యమని వివరించారు. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయడం నైతికంగా తప్పే కాకుండా చట్టపరంగాను శిక్ష అర్హులని హెచ్చరించారు. కౌన్సిలింగ్ అనంతరం కుమారులు తమ తల్లిదండ్రులను ఇకపై సక్రమంగా చూసుకుంటామని, ప్రతి నెల ఖర్చులకు సరైన డబ్బులను అందిస్తామని, అలాగే ఆరోగ్య సమస్యలు వచ్చినపుడు అందరూ కలిసి



వైద్యసహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా స్టేషన్ ఇన్స్పెక్టర్ టాటా లక్ష్మీబాబు మాట్లాడుచు సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్ వృద్ధుల గురించి ప్రత్యేక దృష్టి సారించినందున వృద్దులైన తల్లిదండ్రులను సరిగా చూసుకోని కొడుకుల గురించి ఫిర్యాదు చేస్తే వారికి కౌన్సిలింగ్ నిర్వహించబడునని, వృద్ధుల పట్ల గౌరవం, సంరక్షణ మన సంస్కృతిలో భాగమని, ప్రతి కుటుంబం దీనిని కచ్చితంగా పాటించాలని, ప్రతి 15 రోజులకు ఒకసారి ఖమ్మంపల్లి గ్రామానికి స్వయంగా వెళ్లి వృద్ధ దంపతుల పరిస్థితిని పరిశీలిస్తానని తెల్పినారు. ఇన్స్పెక్టర్ జోక్యంతో కుటుంబ వివాదం సఖ్యతగా పరిష్కారమవడంతో వృద్ధ దంపతులు పాముకుంటా నర్సయ్య-ఎల్లవ్వలు పోలీసుల సహకారానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# పీజీ మెడికల్ సీట్లపై సుప్రీంకోర్టు సంచలన నిర్ణయం.!

మేకార్తి దినపత్రిక మార్చి 25.విజయ్ మోహన్ రెడ్డి కరీంనగర్ రూరల్ రిపోర్టర్
హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాల్లోని పీజీ వైద్య విద్యార్థులకు, ముఖ్యంగా మేనేజ్‌మెంట్ కోటా సీట్ల కోసం ఎదురుచూస్తున్న వారికి సుప్రీంకోర్టు తీర్పు పెద్ద షాక్‌గా మారింది.పీజీ వైద్య సీట్ల భర్తీకి సంబంధించి కౌన్సిలింగ్ గడువును పొడిగించే ప్రసక్తే లేదని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తెలుగు రాష్ట్రాల్లో మిగిలిపోయిన పీజీ వైద్య సీట్ల భర్తీ కోసం కౌన్సెలింగ్ గడువును పొడిగించాలని దాఖలైన పిటిషన్లను జస్టిస్ పీఎస్. నరసింహ నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. నేషనల్ మెడికల్ కమిషన్ (చీవీజ) వాదనలతో ఏకీభవిస్తూ కోర్టు ఈ కీలక నిర్ణయం తీసుకుంది.

**– కొన్ని సీట్లు మిగిలిపోవడం సహజమే..!**

ఇప్పటికే ఏడు రౌండ్ల కౌన్సెలింగ్ నిర్వహించామని, ఇంతకంటే ఎక్కువ రౌండ్లు నిర్వహించడం సాధ్యం కాదని న్యాయస్థానం తేల్చిచెప్పింది. కౌన్సెలింగ్ ప్రక్రియను నిరంతరాయంగా కొనసాగిస్తే విద్యా క్యాలెండర్ దెబ్బతింటుందని, ఇది వైద్య విద్య నాణ్యతపై ప్రభావం చూపుతుందని ధర్మాసనం అభిప్రాయపడింది. ప్రతి సంవత్సరం కొన్ని సీట్లు మిగిలిపోవడం సహజమేనని, ముఖ్యంగా ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో అధిక ఫీజుల కారణంగా సీట్లు మిగిలిపోతాయని న్యాయస్థానం వ్యాఖ్యానించింది.

**– నేషనల్ మెడికల్ కమిషన్ వాదన..!**

ఈ కేసులో ఎన్ఎంసీ తన నివేదికను సమర్పిస్తూ కౌన్సెలింగ్ పొడిగింపును తీవ్రంగా వ్యతిరేకించింది.



మిగిలిపోయిన సీట్లలో అత్యధికం ప్రైవేట్ మెడికల్ కాలేజీలకు చెందినవేనని, ప్రభుత్వ సీట్లు దాదాపు భర్తీ అయ్యాయని వివరించింది. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పుల ప్రకారం, నిర్దేశించిన తేదీ దాటిన తర్వాత అడ్మిషన్లు చేపట్టడం నిబంధనలకు విరుద్ధమని స్పష్టం చేసింది. ఈ తీర్పుతో సీటు వస్తుందని ఆశపడిన వందలాది మంది విద్యార్థులు ఈ విద్యా సంవత్సరానికి అవకాశం కోల్పోయారు.

**– తదుపరి అవకాశం..!**

సీటు రాని విద్యార్థులు వచ్చే ఏడాది జరిగే పరీక్షకు సిద్ధమవ్వడం తప్ప మరో మార్గం లేదు. ప్రైవేట్ కాలేజీల్లో సీట్లు మిగిలిపోవడానికి ప్రధాన కారణం అధిక ఫీజులేనని కోర్టు వ్యాఖ్యానించడం గమనార్హం. వైద్య విద్యలో క్రమశిక్షణ, సమయపాలన అత్యంత ముఖ్యమని సుప్రీంకోర్టు మరోసారి స్పష్టం చేసింది. సీట్లు మిగిలిపోయాయనే కారణంతో విద్యా సంవత్సరాన్ని వృథా చేయలేమని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది.

# బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్ యూనియన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో

మేకార్తి దినపత్రిక ,మార్చి 25 ముస్తాబాద్



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో వివిధ రంగాలలో పనిచేసే కార్మికులను సమకూర్చి ఈనెల మార్చ్ 30 తేదీన చలో హైదరాబాద్ లేబర్ కమిషనర్ ఆఫీస్ లో సిఐటియు సి డబ్ల్యూ ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి వంగూరు రాములు రాష్ట్ర అధ్యక్షులు రామ్మోహన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వివిధ రంగాలలో పనిచేసే కార్మిక సోదరులు సోదరీమణులు తరలిరావాలని ఈరోజు ముస్తాబాద్ మండల కేంద్రం నుండి బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్ యూనియన్ రాష్ట్ర రాష్ట్ర కమిటీ సభ్యుడు గీ స బిక్షపతి మాట్లాడుతూ కార్మిక సోదరులారా సోదరీమణులారా ఈనెల 30 తారీఖున లేబర్ కమిషనర్ కార్యాలయంలో ఎదుట మన సమస్యలు పరిష్కారం కొరకు హెల్త్ సెంటర్లను రద్దు చేయాలని 12 జీవోను సవరించాలని ఈ నాలుగు కోడ్స్ లను సవరణ చేయాలని వివిధ డిమాండ్లతో తరలి వెళ్లేందుకు అన్ని మండలాల కార్మిక కర్షక సోదరి సోదరీమణులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునివ్వడం జరుగుతుంది తప్పకుండా ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

# లోక్ అదాలత్ ద్వారా సామరస్యంతో సమస్యల ముగింపు.

**– రాజీ మార్గంలో వివాదాల పరిష్కారం మహదేవుని శ్రీనివాస్.**

మేకార్తి దినపత్రిక మార్చి 25 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.
ఈ నెల 28వ తేదీ శనివారం నిర్వహించబడనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా వివాదాలు శాంతియుతంగా,రాజీ మార్గంలో పరిష్కారమవుతాయని తెలిపారు.రాజీకి అనువైన క్రిమినల్



కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన, కుటుంబపరమైన మరియు వైవాహిక కేసులు, బ్యాంకు బకాయిల వసూలు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ వంటి కేసుల్లో ఇరువర్గాలు లోక్ అదాలత్ ద్వారా చర్చించుకుని రాజీకి రావచ్చు అన్నారు. చిన్న చిన్న తగాదాల కారణంగా కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం,డబ్బు వృథా చేయవద్దని, జుడీషియల్ శాఖ అందించిన ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఇరుపక్షాలు శాంతియుత పరిష్కారం పొందాలని మహదేవుని శ్రీనివాస్ సూచించారు. తమ కేసుల్లో రాజీ కావాలని కోరుకునే వ్యక్తులు సంబంధిత పోలీస్ అధికారులను సంప్రదించాలని ఆయన కోరారు.లోక్ అదాలత్ ద్వారా వివాదాలు త్వరితగతిన పరిష్కారమై బాధితులకు సత్వర న్యాయం లభిస్తుందని పేర్కొన్నారు.ఇరుపక్షాల సమ్మతితో మాత్రమే రాజీ సాధ్యమని, లోక్ అదాలత్‌లో జరిగిన రాజీ చట్టపరంగా తుది తీర్పుగా పరిగణించబడుతుందని, ప్రతి కేసులో న్యాయమూర్తులు, న్యాయవాదులు, సామాజిక కార్యకర్తల సమన్వయంతో పరిష్కారం జరుగుతుందన్నారు."ప్రజలు, పోలీసులు, న్యాయస్థానాలు కలిసికట్టుగా పనిచేస్తే చిన్న వివాదాలు కూడా పెద్ద సమస్యలుగా మారకుండా ముందే పరిష్కరించవచ్చు" అని కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహదేవుని శ్రీనివాస్ అన్నారు.

# పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ కొరత లేదు: పౌరసరఫరాలశాఖ



మేకార్తి దినపత్రిక మార్చి 25 ప్రతినిధి
పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ కొరత లేదు: పౌరసరఫరాలశాఖ
తెలంగాణ : రాష్ట్రంలో హైదరాబాద్ సహా పలు పలు చోట్ల వాహనదారులు పెట్రోల్ బంకుల వద్ద భారులు తీరడంపై పౌరసరఫరాల శాఖ స్పందించింది. 'రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ కొరత లేదు. ప్రజలు భయాందోళనలకు గురికావొద్దు. రిఫైనరీల నుంచి ఇంధన సరఫరా సక్రమంగా జరుగుతోంది. ప్రజావసరాలకు సరిపడా నిల్వలు అందుబాటులో ఉన్నాయి. వదంతుల వల్లే ఫిల్లింగ్ స్టేషన్ల వద్ద క్యూలైన్లు పెరిగాయి' అని స్పష్టం చేసింది.

# భేటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతి

**– శాఖ మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసిన మండల నాయకులు**

మేకార్తి దినపత్రిక, మార్చ్ 25 ప్రతినిధి
బీటి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతి సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్క రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి గౌరవనీయులు డి సీతక్కను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మానకొండూరు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నేతృత్వంలో బుధవారం హైదరాబాదులో కలిశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి తో పాటుగా, మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, మాజీ ఎంపీపీలు వెంకట రమణారెడ్డి, గుడిసె ఐలయ్య యాదవ్, నియోజకవర్గ అధికార ప్రతినిధి పసులవెంకటి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఐరెడ్డి మహేందర్ రెడ్డి, సర్పంచ్ నేరెళ్ల విజయ్,ఆకుల



సత్యనారాయణ,ఎలుకఅనిల్, తో కలిసి అసెంబ్లీ ఆవరణలో మంత్రి సీతక్కను కలసి విన్నవించారు. మండలంలోని పలు గ్రామాలలో బీటీ రోడ్ల నిర్మాణంతో పాటుగా, సీసీ రోడ్ల నిర్మాణం కోసం త్వరితగతిన నిధులు మంజూరు చేయాలని వారు సూచించారు. అదేవిధంగా పెండింగ్లో ఉన్న నిధులను కూడా త్వరగా విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. మండల అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరిస్తానని, మంత్రి సీతక్క తెలిపినట్టుగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వివరించారు. మానకొండూరు నియోజకవర్గం ఎమ్మెల్యే సత్యనారాయణ కి, మంత్రి సీతక్క కి మండల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం



మేకార్తి దినపత్రిక మార్చి 25 గంభీరావుపేట మండల రిపోర్టర్
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. విజయ లక్ష్మి అధ్యక్షతన సి ఎస్ ఆర్. వల్గోర్ బయోస్కిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ కంపెనీ వారు ప్రధానం చేసిన 2.5 లక్షల విలువ కలిగి 4000 లీటర్ల తాగు నీటిని శుద్ధి చేసి నిల్వ ఉంచే సామర్థ్యం గల .ఆర్ ఓ . వాటర్ ప్లాంట్ ని వల్గోర్ కంపెనీకి చెందిన రెగ్యులటరీ మేనేజర్ రావణవేణి ప్రసాద్ బాబు, ఫీల్డ్ డెవలప్మెంట్ మేనేజర్ డి. అవినాష్ పటేల్, లీగల్ అఫైర్స్ శామ్ శంకర్ జీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ కేజీ నుండి పీజీ చదివే విద్యార్థులకు కనీస అవసరమైన మంచినీటిని అందించడం కొరకు ఇంతకు ముందు కళాశాలలో కామర్స్ అధ్యాపకురాలుగా పని చేసిన డి.భాగ్యమ్మ గారి చొరువ తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కంపెనీ వారికి కళాశాల తరుపున ప్రత్యేకమైన ధన్యవాదములు తెలియజేశారు.అలాగే ప్రసాద్ గారు మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన గంభీరావుపేట డిగ్రీ కళాశాల విద్యార్థుల కొరకు .ఆర్. ఓ. వాటర్ ప్లాంట్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే ఈ కంపెనీ వారు వ్యవసాయం చేసే రైతులకు,అనేక విద్యసంస్థలకు అవసరమైన వసతులకు సంబంధించిన పరికరాలను అందించిదన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక ఉఅధ్యాపకేతర బృందం అతిధులను సత్కరించడం జరిగింది.
ఇట్టి కార్యక్రమంలో కళాశాల ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ వై ఆంజనేయులు, ఎన్ఎస్ఎస్ పిఓ పాక ధర్మపురి, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ వి.వాణి మేడం గారు, డాక్టర్ ఆది విష్ణు,ఏ.మనోహర్, బి.శ్రీనివాస్,సుచరణ్, మహేష్,కృష్ణ ప్రసాద్, జగన్నాదం,దీపిక, భార్గవి,రవీందర్,రమ్య, శంకర్,సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ తదితర అధ్యాపక అధ్యాపకేతర బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి రాజీనామా గుడ్ బై చెప్పిన మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**మార్చి 25న ఉదయం జగిత్యాలలో ఆయన అనుచరులు, మద్దతుదారుల సమక్షంలో పార్టీకి గుడ్ బై చెప్పారు.**




మేకార్తి దినపత్రిక మార్చి 25 జగిత్యాల
తెలంగాణ రాష్ట్ర మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు జగిత్యాల జిల్లాలో ఈ సందర్భంగా మాట్లాడుతూ ..40 ఏండ్ల కాంగ్రెస్ తో అనుభందం ఉందన్నారు. అసెంబ్లీలో పూర్తి మెజార్టీ ఉన్నా ఫిరాయింపులు ఎందుకని ప్రశ్నించారు. పార్టీ ఫిరాయింపులు మంచిది కాదని చెప్పారు. దశాబ్దకాలం పాటు కార్యకర్తల శ్రమతో అధికారంలోకి వచ్చామన్నారు. కార్యకర్తలకు ఇష్టం లేకున్నా ఎమ్మెల్యే సంజయ్ ను కాంగ్రెస్ లో చేర్చుకున్నారని విమర్శించారు. ఎంతో భాదను దిగమింగుకుని పార్టీలో కొనసాగనని ఆవేదన వ్యక్తం చేశారు. నా హక్కులకు భంగం వాటిల్లదని మాటిచ్చారని చెప్పారు. ఇద్దరు మంత్రులు తనతో మాట్లాడారని ..కేసీ వేణుగోపాల్ తరపున వచ్చి హామీ ఇచ్చారని తెలిపారు. కార్యకర్తల చిన్న చిన్న కోరికలు కూడా తీర్చలేని పరిస్థితి కాంగ్రెస్ లో ఉందన్నారు. కాంగ్రెస్ లో నాకు, నా అనుచరులు ఎన్నో అవమానాలు పడ్డామన్నారు. నామినేటెడ్ పోస్టుల్లో అన్యాయం జరిగిందన్నారు. తోడు నిలిచిన వారికి న్యాయం చేయలేకపోయానన్నారు. నాయకుడిని నడిబజారులో కిరాతకంగా

# అరైవ్ అలైవ్'లో భాగంగా వాహనదారులకుఅవగాహన.

**- చేర్యాల ఎస్ ఐ అపూర్వరెడ్డి.**



మేకార్తి దినపత్రిక మార్చి 25సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.
ప్రమాద రహిత సమాజమే లక్ష్యంగా చేపట్టిన ' (అరైవ్ అలైవ్) ప్రోగ్రాంలో భాగంగా బుధవారం చేర్యాల పట్టణం పరిధిలోని చుంచనకోట క్రాసింగ్ వద్ద వాహనదారులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఎస్ ఐ అపూర్వ రెడ్డి నిర్వహించారు.ఈ సందర్భంగా వాహనదారులకు డిఫెన్సివ్ డ్రైవింగ్ (రక్షణాత్మక డ్రైవింగ్) పద్ధతులపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా రహదారులపై వెళ్లేటప్పుడు అప్రమత్తంగా ఉంటూ, తోటి వాహనదారుల పొరపాట్లను గమనిస్తూ ప్రమాదాలు జరగకుండా ఎలా సురక్షితంగా ప్రయాణించాలో వివరించారు.

**ముఖ్యమైన సూచనలు:**

ఓవర్ టేకింగ్: ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలను ఎడమ వైపు నుండి ఓవర్ టేక్ చేయకూడదని హెచ్చరించారు. దీనివల్ల భారీ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు.
నిబంధనల అమలు: డ్రైవింగ్ చేసేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం వల్ల ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చని సూచించారు.
ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రతా సిబ్బంది మరియు వాహనదారులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ కన్నా ప్రభుత్వా ఆసుపత్రులే ప్రాధాన్యం

మేకార్తి దినపత్రిక మార్చి 25
తాము పనిచేసే ఆసుపత్రుల్లోనే చికిత్స–ప్రభుత్వ వైద్య సేవలపై విశ్వాసం పెంపొందిస్తున్న భద్రాద్రి వైద్య సిబ్బంది మెరుగైన వైద్య సేవలకు నిలువెత్తు నిదర్శనం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులు మెరుగైన వైద్య సేవలను అందిస్తూ ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటున్నాయి. ఈ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న వైద్య సిబ్బందే తాము సేవలందిస్తున్న అదే ఆసుపత్రుల్లో చికిత్స పొందడం విశేషంగా నిలుస్తోంది. నర్సింగ్ ఆఫీసర్లు , ఫార్మసిస్టు, ల్యాబ్ టెక్నీషియన్ , ఆఫీస్ సిబ్బంది నుండి డాక్టర్ల వరకు ఇదే తరహాలో తమ ఆసుపత్రుల్లోనే వైద్య సేవలకు ప్రాధాన్యత ఇస్తున్నారు .సాధారణంగా ప్రభుత్వ ఉద్యోగులు తమకు లభించే రీయింబర్స్‌మెంట్, హెల్త్ కార్డ్ వంటి సదుపాయాల కారణంగా పెద్ద ప్రైవేట్ ఆసుపత్రులు లేదా కార్పొరేట్ ఆసుపత్రులను ఆశ్రయించే పరిస్థితి ఉండగా, భద్రాద్రి జిల్లాలో మాత్రం వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో పనిచేసే సిబ్బంది ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. తాము పనిచేస్తున్న ప్రభుత్వ ఆసుపత్రులపైనే నమ్మకం ఉంచుతూ తమకు, తమ కుటుంబ సభ్యులకు అక్కడే చికిత్స చేయించుకుంటున్నారు. ఇటీవల పలువురు మహిళా సిబ్బంది తాము పనిచేస్తున్న ఆసుపత్రుల్లోనే ప్రసవాలు చేయించుకుని ఇతరులకు ఆదర్శంగా నిలిచారు. కొద్ది నెలల క్రితం పాల్వంచ సామాజిక ఆరోగ్య కేంద్రంలో నర్సింగ్ ఆఫీసర్ మమత సిజేరియన్ ద్వారా పండంటి మగబిడ్డకు జన్మనిచ్చారు. వారం క్రితం అశ్వారావుపేట ఏరియా ఆసుపత్రిలో నర్సింగ్ ఆఫీసర్ తగరం గణేష్ తన భార్యకు సుఖప్రసవం నిర్వహించి ఆడబిడ్డకు జన్మనిచ్చారు. అలాగే ఇల్లందు ఆసుపత్రిలో ఫార్మసిస్ట్‌గా పనిచేస్తున్న రజని సిజేరియన్ ద్వారా ఆడబిడ్డకు జన్మనిచ్చారు. భద్రాచలం ఆసుప్రతిలో పనిచేస్తున్న డాక్టర్ ఆశా పర్వీన్ కి అదే ఆసుపత్రిలో సుఖప్రసవం జరిగింది. భద్రాచలం నర్సింగ్ సూపరింటెండెంట్ యశోద కూతురికి డెలివరీ తర్వాత పుట్టిన శిశువు వెంటనే



ఏడుపు రాకపోతే కొన ఊపిరితో ఉన్న శిశువును సైతం ఆ ఆసుపత్రిలోని పిల్లల ఇంటెన్సివ్ కేర్ యూనిట్లో చికిత్స చేసి ఊపిరి పోసారు. అలాగే గడిచిన ఒక సంవత్సరం కాలం లో పదుల సంఖ్య లో సిబ్బంది భద్రాచలం, మణుగూర్ ఆసుపత్రులలో ప్రసవాలు జరిగాయి. ప్రసవాలే కాకుండా సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు కంటి ఆపరేషన్లు, ఎముకల ఆపరేషన్లు, గర్భసంచి ఆపరేషన్లు, మరియు ఇతర సేవలు సైతం తాము పనిచేస్తున్న ఆసుపత్రులలో చికిత్స పొందారు. ఏజెన్సీ ప్రాంతాల్లో కూడా నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని, ఆసుపత్రులలో వసతులు వైద్య ప్రమాణాలు గణనీయంగా పెరిగాయని ఈ సంఘటనలు స్పష్టంగా తెలియజేస్తున్నాయని డీసీహెచ్ఎస్ డాక్టర్ రవి బాబు తెలిపారు. అన్ని ఆసుపత్రుల్లో 24 గంటల వైద్య సేవలు, ఉచిత రక్త పరీక్షలు, టీఫా స్కానింగ్, ఏసీ వార్డులు, పరిశుభ్రమైన వాతావరణం, అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు, రోగులకు అనుకూల సౌకర్యాలు,సదుపాయాలు అందుబాటులో ఉండటం వల్ల స్థానికంగానే చికిత్స పొందేలా ఆసుపత్రి ఉద్యోగుల్లో నమ్మకం పెరుగుతోందన్నారు. దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా కుటుంబ సభ్యులకు అన్ని రకాలుగా సౌకర్యంగా ఉండటంతో ఉద్యోగులు కూడా తాము పనిచేస్తున్న ఆసుపత్రులకే ప్రాధాన్యం ఇస్తున్నట్లు సిబ్బంది పేర్కొన్నారు. ఉచిత చికిత్స కి కార్పొరేట్ ఆసుపత్రులలో అవకాశాలు ఉన్నప్పటికీ ఉద్యోగులు తాము పనిచేస్తున్న ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వైనం ఇటీవల ఏజెన్సీ ప్రాంతాల్లో మెరుగైన నాణ్యమైన ఆధునిక వైద్య సేవలకు నిదర్శనం గా చెప్పవచ్చు .

# శ్రీరామనవమి పండుగ సందర్భంగా ఆరోగ్య శిబిరాల ఏర్పాట్లు, సన్నద్ధతపై సమగ్ర సమీక్ష సమావేశం

మేకార్తి దినపత్రిక మార్చి 25
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. తుకారాం రాథోడ్, శ్రీరామ నవమి పండుగ సందర్భంగా నిర్వహించబడనున్న ఆరోగ్య శిబిరాల ఏర్పాట్లు, సన్నద్ధతపై సమగ్ర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశం పాల్వంచలోని డిప్యూటీ డీఎంహెచ్ఓ సమావేశ మందిరం, కొత్తగూడెం పాత ఆర్డీవో కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ, ఏప్రిల్ 4 నుండి 11వ తేదీ వరకు నిర్వహించనున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆరోగ్య దినోత్సవాలను ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం కచ్చితంగా నిర్వహించాలని సూచించారు. సంబంధిత అధికారులు ప్రజలకు ఆరోగ్య అవగాహన కల్పిస్తూ కార్యక్రమాలను సమర్థవంతంగా




అమలు చేయాలని ఆదేశించారు. ఎన్‌సీడీ, కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించాలని, స్క్రీనింగ్ శాతాన్ని పెంచి, మెడికల్ ఆఫీసర్ లాగిన్ ద్వారా పోర్టల్‌లో సమాచారం సమయానుకూలంగా నమోదు చేయాలని తెలిపారు. రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని హీట్ వేవ్స్‌కు ముందస్తు సన్నద్ధత చర్యలు చేపట్టాలని, ఫీల్డ్ సిబ్బందిని పర్యవేక్షిస్తూ ప్రతి రోజు హీట్ స్ట్రోక్ కేసులను తప్పనిసరిగా నివేదించాలని ఆదేశించారు. హీట్ స్ట్రోక్ లక్షణాలు, నివారణ చర్యలు మరియు రోగులకు ఇవ్వాల్సిన చికిత్సపై సిబ్బందికి వివరంగా సూచనలు ఇచ్చారు. అలాగే, సంబంధిత అధికారులకు చెక్‌లిస్టులను పంపిణీ చేయాలని డీఎంహెచ్ఓ, ఆదేశించగా, ఎన్‌సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ ఆ చెక్‌లిస్టు అంశాలను సమావేశంలో వివరించారు. ఏవైనా ప్రతికూల వార్తలు వెలువడిన వెంటనే పై అధికారులకు సమాచారం అందించి, తక్షణమే రిజోయిండర్ సమర్పించాలని సూచించారు. శ్రీరామ నవమి ఆరోగ్య శిబిరాల డిప్యూటేషన్ విషయమై మాట్లాడుతూ, షిఫ్ట్ మార్పుల సమయంలో ప్రత్యామ్నాయ సిబ్బంది రాకముందు విధుల్లో ఉన్న సిబ్బంది క్యాంప్ స్థలాన్ని వదిలి వెళ్లరాదని స్పష్టం చేశారు. భద్రాచలం ప్రధాన కేంద్రంగా జరిగే ఈ వేడుకల సందర్భంలో అందరూ అందుబాటులో ఉండాలని, విధుల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా సిబ్బంది సమతుల్య ఆహారం తీసుకోవడం, తగినంత నీరు సేవించడం వంటి వ్యక్తిగత ఆరోగ్య జాగ్రత్తలను కూడా పాటించాలని తెలిపారు. ఈ సమావేశంలో డా. పుల్లా రెడ్డి (పీఓ, ఎన్‌టీఈపీ) ప్రపంచ క్షయవ్యాధి నిర్మూలన దినోత్సవం ప్రాముఖ్యతను వివరించి, తెలంగాణ రాష్ట్రంలో ఉత్తమ పనితీరు పురస్కారం అందుకున్నందుకు ఆయనను డీఎంహెచ్ఓ అభినందించారు. ఈ కార్యక్రమంలో డా. తుకారాం రాథోడ్ (డీఎంహెచ్ఓ), డా. ఎం. శ్రీధర్ (డిప్యూటీ డీఎంహెచ్ఓ, భద్రాచలం), డా. బి. పుల్లా రెడ్డి (పీఓ, ఎన్‌టీఈపీ), డా. స్పందన (పీఓ, మలేరియా), డా. ప్రతాప్ (పీఓ, సిహెచ్ఐ), డా. బి. రామదాస్ (పీఓ, ఎన్వీబీడీసీపీ), డా. దినేష్ మరియు జిల్లా పరిధిలోని అన్ని ఆరోగ్య సంస్థల వైద్య అధికారులు పాల్గొన్నారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

# ఓ.పి.ఎం.ఎస్. ఎంట్రీల పై జిల్లా స్థాయి అవగాహన శిక్షణ..

మేకార్తి దినపత్రిక మార్చి 25
రాబోయే రబీ మార్కెటింగ్ సీజన్ 2025--26 కు సంబంధించిన ప్యాడి కొనుగోలు (ప్యాడి ప్రొక్యూర్మెంట్) ఓ.పి.ఏం.ఎస్ ఎంట్రీల పై జిల్లా స్థాయి అవగాహన , శిక్షణ కార్యక్రమం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశం లో అదనపు కలెక్టర్ విక్టర్ రెవెన్యు అధ్యక్షత వహించిన ఈ ఈ కార్యక్రమంలో పి.ఏ.సి.ఎస్. ఐ.కె.పి. వంటి కొనుగోలు సంస్థలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 01 ఏప్రిల్ 2026 నుండి ప్యాడి కొనుగోలు కేంద్రాలు (పి.పి.సి.లు) ప్రారంభం కావడానికి ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్ని సంస్థలకు స్పష్టమైన సూచనలు జారీ చేయబడినవి. ప్రతి పి.పి.సి. లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించుట పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా టార్పాలిన్లు, ఎలక్ట్రానిక్ తూకాలు, మాయిశ్చర్ మీటర్లు, ప్యాడి క్లీనర్లు , ఇతర అవసరమైన పరికరాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. అలాగే ఓ.పి.ఎం.ఎస్. ప్రొక్యూర్మెన్టు యాప్ లో రైతుల వివరాలు సరిగా, తక్షణం నమోదు చేయడం, రికార్డులను సక్రమంగా నిర్వహించడం, నాణ్యత ప్రమాణాలు తేమ శాతం మిస్టర్ నార్మ్స్ పాటించడం, ప్రభుత్వ కొనుగోలు



మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయడం పై విస్తృతంగా అవగాహన కల్పించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా, పారదర్శకంగా, సమయపాలన తో కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమం రెండు సెషన్లలో ఉదయం సెషన్ (10:30నుండి 1:30 వరకు) కామారెడ్డి ,ఎల్లారెడ్డి నియోజకవర్గాలు మధ్యాహ్నం సెషన్ (2:00 నుండి 5:00 వరకు): బాన్సువాడ , జుక్కల్ నియోజకవర్గాల వారికి శిక్షణ ఇవ్వడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశం లో డి.ఆర్.డి.ఏ. ప్రాజెక్ట్ డైరెక్టర్, జిల్లా సహకార అధికారి (డి.సి.ఓ.) జిల్లా సివిల్ సప్లైస్ అధికారి (డి.సి.ఎస్.ఓ.) జిల్లా మేనేజర్ (సివిల్ సప్లైస్) పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ తవ్వకాలపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరిక

**– పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని అన్ని శాఖల అధికారులకు సూచన**



మేకార్తి దినపత్రిక మార్చి 25
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో అనధికార ఇసుక తవ్వకాలను సహించబోమని జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ హెచ్చరించారు. ఈ సందర్భంగా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిబంధనలు ఉల్లంఘించే వారు ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. “మన ఇసుక మన వాహనం” లో రిజిస్ట్రేషన్ లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసే వారికి కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా నెంబర్ ప్లేట్లు లేకుండా ఇసుక రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పోలీస్ శాఖతో సమన్వయం చేసుకుంటూ పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని అన్ని శాఖలకు సంబంధించిన అధికారులకు సూచించారు.

# అచ్చంపేటలో ఒకేరోజు రెండు చోట్ల పాము కలకలం

**– రెండు పాములను సమయస్ఫూర్తితో పట్టుకున్న స్నేక్ క్యాచర్ సుమన్**



మేకార్తి దినపత్రిక మార్చి 25
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలో ఒకే రోజు రెండు చోట్ల పాములు కలకలం రేపాయి. అచ్చంపేట సాయి నగర్ లోని జిల్లా పరిషత్ పాఠశాలలోకి మంగళవారం పాము రావడంతో విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. ఉపాధ్యాయులు వెంటనే స్నేక్ క్యాచర్ సుమన్ కు సమాచారం అందించడంతో ఆయన సంఘటన స్థలానికి చేరుకుని సమయస్ఫూర్తితో పామును పట్టుకొని అటవీ ప్రాంతంలో విడిచిపెట్టారు. ప్రమాదం తప్పడంతో పాఠశాల సిబ్బంది విద్యార్థులు కూతురు పీల్చుకున్నారు. హెచ్ఎం జీవన్ కుమార్ మరియు పాఠశాల సిబ్బంది సుమన్ అభినందించారు. అదేవిధంగా అచ్చంపేట పట్టణ సివిల్ జడ్జి క్వార్టర్స్ లో కూడా పాము కనిపించింది అన్న సమాచారం తెలుసుకొని అక్కడికి వెళ్లి ఆ పామును కూడా పట్టుకుని వాటికి ఎలాంటి హాని కలగకుండా సమీపంలోని అటవీ ప్రాంతంలో వదిలేశారు. ఒకవైపు పాములకు హాని కలుగకుండా మరోవైపు మనుషులకు ఎలాంటి ప్రమాదం జరగకుండా తన సమయస్ఫూర్తితో పామును చాకచక్యంగా పట్టుకున్న సుమన్ కు అభినందనలు తెలిపారు.

# బి.ఆర్.ఎస్. ఆధ్వర్యంలో ముట్టడి..

**–బి.ఆర్.ఎస్. జుక్కల్ నియోజకవర్గం యువ నాయకుడు వాగుమరే మారుతి అరెస్ట్**




మేకార్తి దినపత్రిక మార్చి 25
బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం నేపథ్యం మద్నూర్ మండలంలోని అంతాపూర్ గ్రామం లో బిఆర్ఎస్ యువ నాయకునీ పోలీసులు తెల్లవారుజామున వారి నివాసం వద్ద అదుపులోకి తీసుకొని మద్నూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తోందని బిఆర్ఎస్ తీవ్రంగా ఖండించింది. అదేవిధంగా, పోలీసులను ఉపయోగించి విద్యార్థి ఉద్యమాలను అణచివేయాలని రేవంత్ రెడ్డి, సర్కార్ ఎన్నికల సమయంలో విద్యార్థులకు కేటాయిస్తామని చెప్పిన 15% విద్యాకు నిధులు, 2 లక్షల ఉద్యోగాలు, విద్యా భరోసా కార్డు, అలాగే నిరుద్యోగ భృతి స్కాలర్షిప్ ల విడుదలవంటి చదువుకుంటున్న విద్యార్థినిలకు స్కూటీలు వంటి పలు హామీలను బడ్జెట్‌లో ప్రస్తావించకపోవడం విద్యార్థుల్లో తీవ్ర ఆగ్రహానికి దారి తీసింది. ఈ హామీల అమలు కోసం శాంతియుతంగా అసెంబ్లీ ముట్టడి చేపట్టాలని నిర్ణయించుకున్న విద్యార్థి నాయకులను ప్రభుత్వం ముందస్తుగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అచ్చంపేటలో పెట్రోల్ లేదంటూ కొత్త పుకార్లు.... బంకుల వద్ద భారీ జనం

**– పుకార్లను విని ఆందోళన చెందొద్దని వినియోగదారులకు విజ్ఞప్తి**

మేకార్తి దినపత్రిక మార్చి 25




నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలోని పెట్రోల్ బంకుల్లో స్టాక్ అయిపోతుందనే ప్రచారం సోషల్ మీడియాలో రావడంతో నియోజకవర్గ ప్రజలు మరియు వాహనదారులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. పెట్రోల్ బంకుల్లో పెట్రోల్ స్టాక్ నేటితో అయిపోతుందని ప్రచారం కావడంతో వాహనదారులు ఒక్కసారిగా పెట్రోల్ బంకుల వద్ద కు తరలివచ్చారు. తెల్లవారుజామున 5 గంటల నుంచి పెట్రోల్ కేంద్రాల వద్ద ద్విచక్ర వాహనాల రద్దీ పెరిగిపోయింది. దీంతో పెట్రోల్ బంకుల యాజమాన్యం పెట్రోల్ అయిపోతుందనే ప్రచారం కేవలం అవాస్తవాలనీ, బంకుల్లో తగినంత స్టాక్ అందుబాటులో ఉందని యజమానులు స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో పెట్రోల్ కొరత ఉందని చేసే పుకార్లను నమ్మి ఆందోళన చెందవద్దని పెట్రోల్ బంక్ యజమానులు నియోజకవర్గ ప్రజలకు మరియు వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు.

# చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి..

**– జిల్లా అధ్యక్షుడు మురళి గౌడ్**



మేకార్తి దినపత్రిక మార్చి 25
శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ ఆత్మ బలిదాన దివస్ కార్యక్రమానికి గౌడ సోదరులు తరలిరావాలని జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు మురళి గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఏప్రిల్ 2వ తేదీన ఢిల్లీలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహరాజ్ 316వ ఆత్మ బలిదాన దివస్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గౌడ సోదరులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షుడు శేఖర్ గౌడ్, ఎల్లాడి యూత్ ఇంచార్జ్ ప్రశాంత్ గౌడ్ దేవేందర్ గౌడ్, సర్దార్ భూపతి గౌడ్, సురేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com